ప్రజాశక్తి

శుక్రవారం 29 సెప్టెంబర్ 2023

8 పేజీలు





విశాఖపట్నం అనకాపల్లి

ఉక్కు సంకల్పం.. ఉత్తేజపూరితం

◆ తొమ్మిదో రోజుకు చేరిన స్టీల్‌ప్లాంట్ రక్షణ యాత్ర ◆ చైతన్యం రేకెత్తించిన నేతల ప్రసంగాలు
◆ కర్మాగారం జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక ◆ ఆకట్టుకున్న కళారూపాలు



అమృతరావు విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న నర్సింగరావు తదితరులు

ప్రజాశక్తి - గాజువాక

సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల 20 నుంచి ప్రారంభమైన ఉక్కు రక్షణ బైకు యాత్ర గురువారం గాజువాక నియోజకవర్గంలో ఉత్తేజపూరితంగా సాగింది. 'ఉక్కు' సంకల్పంతో యాత్రా బృందం నివాస ప్రాంతాల్లో కలియదిరిగింది. ఊరూవాడనూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఐక్యం చేసింది. స్టీల్‌ప్లాంట్ కొవ్వొత్తుల జంక్షన్ వద్ద యాత్ర ప్రారంభమై దుర్గానగర్, దిబ్బపాలెం, శ్రీరామనగర్, శ్రీనగర్, ముస్తాఫా జంక్షన్, ఫకీర్‌తక్యా, తోకాడ సమైక్య అపార్టుమెంట్, పెదగంట్యాడ, గాజువాక తదితర ప్రాంతాల గుండా సాగి అక్కిరెడ్డిపాలెంలో ముగిసింది. తొలుత ఉక్కు అమరవీరుడు అమృతరావు విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అక్కడి నుంచి సాగిన యాత్రకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. యాత్రా బృందంపై పూలుజల్లుతూ ప్రజలు అభిమానాన్ని చాటుకున్నారు. ఫకీర్‌తక్యాలో ముస్లిం సోదరులు యాత్రా బృందానికి మద్దతు ప్రకటించారు. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' నినాదం హోరెత్తింది.

పలుచోట్ల జరిగిన సభల్లో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు స్టీల్‌ప్లాంట్ విషయంలో మొక్కుబడిగా వ్యవహరిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాన్ని ఎక్కడా అడ్డుకోవడం లేదన్నారు. అధికార వైసిపి అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకుందన్నారు. వైసిపి, టిడిపి, జనసేనలు తమలో తాము కలహించుకోవడం లేదా కౌగిలించుకోవడం తప్ప రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని మాత్రం పల్లెత్తు మాట అనడం లేదన్నారు. అదే అవకాశంగా కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను అష్టదిగ్బంధనం చేస్తోందన్నారు. ఎన్‌ఎండిసి నుంచి తక్కువ ధర చెల్లించి ఇనుప ఖనిజాన్ని కొనుగోలు చేసేందుకు అనుమతించకుండా తీవ్ర విఘాతం సృష్టిస్తోందన్నారు. మరోపక్క విదేశాల నుంచి దిగుమతి చేస్తున్న కోకింగ్ కోల్‌ను అన్‌లోడ్ చేయకుండా అదానీ గంగవరం పోర్టు దారుణంగా వ్యవహరిస్తోందన్నారు. వంద శాతం మిగతా 2లో..



బైకు యాత్రలో లోకనాథం, జగ్గునాయుడు తదితరులు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు నారాయణస్వామి, అమర్‌నాథ్

ఎక్సైజ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆనందపురం : ఆనందపురం మండలం గోరింట గ్రామంలో ఐదు ఎకరాలలో రూ.20 కోట్ల వ్యయంతో తలపెట్టిన ఎక్సైజ్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణస్వామి గురువారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో భీమిలి నియోజకవర్గానికి భారీగా పెట్టుబడులు రానున్నట్టు తెలిపారు. పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ఎక్సైజ్ కాంప్లెక్స్ వల్ల స్థానికులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. సిఎం జగన్ విశాఖ అభివృద్ధిపై దృష్టిసారించారన్నారు. విశాఖపట్నం పోర్టు నుంచి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వరకూ ఆరు లైన్ల రహదారి రానుందన్నారు. కార్యక్రమంలో టిటిడి మాజీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, టూరిజం అండ్ ఎక్సైజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజిత్ భార్గవ పాల్గొన్నారు. ఎయులో రూ.2.5 కోట్లతో ఏర్పాటు చేసిన రీజనల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ లేబొరేటరీని గురువారం సాయంత్రం నారాయణ స్వామి ప్రారంభించారు. కల్తీ మద్యం, నాటు సారా, గంజాయి, నార్కోటిక్ డ్రగ్స్ పరీక్షల ఫలితాలను మోడ్రన్ టెక్నిక్స్ ద్వారా వేగంగా, కచ్చితంగా తెలుసుకోవచ్చునన్నారు. దేశంలోనే అత్యాధునిక ఎక్సైజ్ లేబొరేటరీ కలిగి ఉన్న రాష్ట్రంగా ఎపి నిలుస్తోందన్నారు.

ఎయులో ఆరిట్ జాతీయ సదస్సు ప్రారంభం

▸ వార్త 4లో..

వర్శిటీల్లో అంతరిక్ష పరిశోధనలకు ఇస్రో సహకారం

▸ వార్త 3లో..

భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి వేడుకలు

▸ వార్త 4లో..

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భద్రతా పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్‌లో పలు రైళ్ళను రద్దు చేస్తునట్టు రైల్వేశాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు. ఈ మేరకు 07466 రాజమండ్రి-విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్, 07467 విశాఖపట్నం-రాజమండ్రి ప్యాసింజర్ స్పెషల్, 17239 గుంటూరు-విశాఖపట్నం సింహాద్రి ఎక్స్‌ప్రెస్, 17219 మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌లను అక్టోబర్ 2 నుంచి ఎనిమిదో తేదీ వరకు రద్దు చేశారు. అదేవిధంగా 17240 విశాఖపట్నం-గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్, 17220 విశాఖపట్నం-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లను వచ్చేనెల 3 నుండి 9 వరకు రద్దు చేసారు. 22702 విజయవాడ-విశాఖపట్నం, 22701 విశాఖపట్నం-విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను కూడా వచ్చేనెల 2,3,4,6,7 తేదీల్లో రద్దు చేసినట్లు వెల్లడించారు.

దారి మళ్లిన రైళ్ల వివరాలు

13351 ధన్‌బాద్-అలెప్పీ బొకారో ఎక్స్‌ప్రెస్ అక్టోబర్ ఒకటి నుంచి ఆరో తేదీ వరకు. అలాగే అక్టోబర్ 8న, 12889 టాటానగర్-ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ అక్టోబర్ 6న, 18111 టాటా-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ అక్టోబర్ 5న, 12835 హతియా-ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ అక్టోబర్ 1,3,8 తేదీల్లో, 12376 జసిదిహ్-తాంబరం ఎక్స్‌ప్రెస్ అక్టోబర్ 4న, 22837 హతియా-ఎర్నాకులం ఎసి ఎక్స్‌ప్రెస్ అక్టోబర్ 2నన సాధారణ మార్గమైన తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ మీదుగా కాకుండా, నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ మీదుగా మళ్లించిన మార్గంలో నడుస్తుందన్నారు.. ప్రజలు మార్పులను గమనించాలని సూచించారు.

వీక్లీ ప్రత్యేక రైళ్ల సేవల పొడిగింపు

ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో ఈస్ట్‌కోస్ట్ రైల్వే పలు వీక్లీ ప్రత్యేక రైళ్లను పొడిగించాలని నిర్ణయించిందని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె. త్రిపాఠి తెలిపారు .08579 విశాఖపట్నం- మిగతా 2లో..

పర్యావరణ పరిరక్షణ పట్టదా..?

◆ ఎపిపిసిబి, జివిఎంసిని తప్పుపట్టిన కాగ్ ◆ రూ.కోట్లు ఏం చేశారంటూ ప్రశ్నలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

పర్యావరణ పరిరక్షణలో కాలుష్య నియంత్రణా పద్ధతులను ప్రభుత్వ సంస్థలైన జివిఎంసి, ఎపి కాలుష్య నియంత్రణ మండలి గాలికొదిలేశాయి. ఈ విషయాన్ని తాజాగా కంట్రోలర్ అండ్ ఆడిటర్ (కాగ్) ఎత్తిచూపింది. సమగ్ర పరిశుభ్రత గాలిలో పెంచే దిశగా కార్యాచరణ ప్రణాళిక - 2018 ప్రకారం ఇక్కడ ఎయిర్ క్వాలిటీ, మోనటరింగ్ విషయాల్లో ఎలాంటి నిబంధనలనూ గడచిన ఆరేళ్లుగా పాటించలేదని కాగ్ ఇటీవల పేర్కొనడం గమనార్హం. మహా విశాఖ నగర పాలక సంస్థ (జివిఎంసి) పనితీరు చర్చనీయాంశంగా మారింది. వందల టన్నుల తడి, పొడి చెత్త రోజుకూ ఉత్పత్తి అవుతున్నా నగరంలో దీన్ని శాస్త్రీయ పద్ధతుల్లో ట్రీట్‌మెంట్ చేయక తాగునీటి వనరుల కలుషితానికి కారణంగా మారిందని కాగ్ తప్పుపట్టింది. రూ.వందల కోట్లు వాయు, జల కాలుష్యాలపై ఖర్చుపెడుతున్నట్లు జివిఎంసి లెక్కలు చూపుతోంది. కాపులుప్పాడలోగల డంపింగ్ యార్డ్‌లో లక్షల టన్నుల చెత్త పేరుకుపోవడంతో ఆ ప్రాంత జలాలు వ్యర్థమవుతున్నాయన్న విమర్శలు గడచిన కొద్ది సంవత్సరాలుగా వినిపిస్తున్నాయి. గతంలో ఎపి హైకోర్టుకు దాఖలైన పిల్‌లోనూ ఇదే పేర్కొన్నారు. అలాగే పరిశ్రమల కాలుష్యం, వాహనాల కాలుష్యం విశాఖలో నానాటికీ పెరిగిపోతోందని కాగ్ తాజాగా తన నివేదికలో పేర్కొంది. ఈ విషయాన్ని కాలుష్య నియంత్రణ అధికారులు సైతం అంగీకరిస్తున్నారు. నగరంలో ప్రధాన పోర్టులైన విశాఖ పోర్టు, గంగవరం పోర్టుల్లో మూడు నెలలకోసారి వైజాగ్ పోర్టు నివేదికలు సమర్పిస్తున్నప్పటికీ



గంగవరం ఇవ్వడం లేదు. దీనిపై ఎపిపిసిబి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుదర్శనరావు స్పందిస్తూ ప్రభుత్వ సంస్థల నుంచి నివేదికలను రప్పించుకుంటున్నామని 'ప్రజాశక్తి'కి వివరించారు.

నిధులేమౌతున్నాయి ?

2017 నుంచి 2020 మధ్య కాలంలో పూర్తిస్థాయిలో కాలుష్యాన్ని ఎపిపిసిబి పట్టించుకోలేదన్నది ప్రధాన మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..



కళారూపాలతో ఆకట్టుకున్న తోకాడ సమైక్య అపార్టుమెంట్ మహిళలు

ఉక్కు సంకల్పం.. ఉత్తేజపూరితం

వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక వర్గాన్ని పక్కదోవ పట్టించే విధంగా పాలకుల చేష్టలు ఉన్నాయన్నారు. అన్ని విధాలా స్టీల్‌ప్లాంట్‌ను బలహీనపరిచి కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు మోడీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు. పోరాటాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడం రాష్ట్ర ప్రజల చైతన్యం మీదే ఆధారపడి ఉందని, కనుక ఈ పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. యాత్ర రథసారథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ వలసలతో ఉత్తరాంధ్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విశాఖ స్టీల్‌ప్లాంట్ కొంతవరకూ అరికట్టిందన్నారు. ఈ ప్రభుత్వ రంగ పరిశ్రమలో దళితులు, గిరిజనులు, బిసిలకు రిజర్వేషన్ల ద్వారా ఉపాధి లభిస్తోందని తెలిపారు. ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేస్తే వారికి ఉపాధి ఎలా సాధ్యమవుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ల పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి అట్టడుగుకు చేరిందన్నారు. విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ కేవలం ప్రకటనలకే పరిమితమైందని తెలిపారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ రక్షణకు మరింత విస్తృతమైన మద్దతును కూడగట్టేందుకే తమ పార్టీ ఈ బైకు యాత్ర చేపట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ పాలకుల మెడలు వంచి పోరాడి సాధించుకున్న ఈ ప్లాంట్‌ను తిరిగి ఆ పోరాటాలతోనే నిలబెట్టుకుంటామన్నారు. ఉక్కు రక్షణ కోసం అక్టోబర్ 5న స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరిగే సభకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నారని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యాత్రలో సిపిఎం నాయకులు కెఎం.శ్రీనివాసరావు, బి.జగన్, ఎన్.రామారావు, జ్యోతీశ్వరరావు, వైటి.దాస్, శ్రీనివాసరాజు, ఎం.రాంబాబు, రాజేంద్రప్రసాద్, సంతోషం, వై.లక్ష్మణ్, లోకేశ్వరరావు, డి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న తోకాడ సమైక్య అపార్టుమెంట్ మహిళల కళా ప్రదర్శనలు

ఫకీర్‌తక్యా నుంచి ఆటోనగర్ మీదుగా తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌కు చేరుకున్న యాత్రా బృందానికి ఘన స్వాగతం లభించింది. అపార్ట్‌మెంట్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి యాత్రా బృందం నుదుటను బొట్టు పెట్టి స్వాగతం పలికారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరావు, తవిటయ్య, నాయకులు రమణ, చిన్నంనాయుడు, తౌడన్న, సిరి, గ్రీన్‌లైఫ్ అపార్టుమెంట్ వాసులు యాత్రకు ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. సమైక్య అపార్టుమెంట్ మహిళలు ప్రదర్శించిన థింసా నృత్యం, ఇతర కళారూపాలు ఆకట్టుకున్నాయి.

పర్యావరణ పరిరక్షణ పట్టదా..?

(మొదటి పేజీ తరువాయి..) ఆరోపణగా ఉంది. కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఒక్కపైసా కూడా ఖర్చుచేయలేదు. ఎన్విరాన్‌మెంటల్ కార్యకలాపాలను పూర్తిగా విడిచిపెట్టేసింది. 2017-18లో రూ.4.30 కోట్లు విడుదలయ్యాయి. 2021లోనూ ఎపిపిసిబికి సుమారు రూ.10 కోట్ల మేర నిధులు వచ్చినట్లు తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్య నియంత్రణ విషయంలో ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీచేస్తున్నా ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు. జివిఎంసి అధికారులు సైతం నగరంలో కార్బన్‌మోనాక్సైడ్ ఉద్గారాలను అదుపు చేయలేకపోతుందన్న విమర్శలు పెరుగుతున్నాయి. ఈ విషయంలో తాజాగా ఎపి హైకోర్టు స్యూయేజ్ ట్రీట్‌మెంట్ సక్రమంగా జరగడం లేదన్న వ్యాఖ్యలపై స్పందించింది. అక్టోబర్ 11నగల హియరింగ్ నాటికి స్యూయేజ్ ఎఫ్లూయెంట్స్ ట్రీట్‌మెంట్‌పై సమగ్ర నివేదిక ఇవ్వాలన్న డైరెక్షన్‌ను జివిఎసికి ఇచ్చింది.

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

(మొదటి పేజీ తరువాయి..) సికింద్రాబాద్ వీక్లీ స్పెషల్ రైలు అక్టోబర్ 4 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం రాత్రి 7గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి,మరుసటి రోజు ఉదయం 9.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.అలాగే 08580 సికింద్రాబాద్-విశాఖపట్నం వీక్లీ స్పెషల్ రైలు అక్టోబర్ 5 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి గురువారం రాత్రి 7.40 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

08583 విశాఖపట్నం-తిరుపతి వీక్లీ స్పెషల్ రైలు అక్టోబర్ 2 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం రాత్రి 7 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. 08584 తిరుపతి-విశాఖపట్నం వీక్లీ స్పెషల్ అక్టోబర్ 3 నుండి నవంబర్ 28 వరకు ప్రతి మంగళవారం రాత్రి 9.55 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

'చంద్రయాన్ - 3'పై బహుముఖ పోటీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చంద్రయాన్ - 3 విజయోత్సవ వేడుకలను కోరుకొండ సైనిక్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొంతకాలంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే 'చంద్రయాన్ 3' అంశంపై పోస్టర్ మేకింగ్, వ్యాస రచన పోటీలను గురువారం నిర్వహించారు. 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకూ ఉన్న క్యాడెట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముగ్గురిని విజేతలకుగా ప్రకటించి బహుమతులు అందజేశారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

వహీదాకు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అభినందన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: విశాఖపట్నంలో మూలాలు కలిగి, భారతీయ సినీ పరిశ్రమలో అత్యున్నతస్థాయికి ఎదిగిన 87ఏళ్ల బాలీవుడ్ నటి వహీదా రెహమాన్‌కు ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, జీవన సాఫల్య పురస్కారాన్ని భారత ప్రభుత్వం ప్రకటించడంపై వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు. వహీదా తండ్రి ఉద్యోగ రీత్యా కొన్నేళ్ల పాటు విశాఖలో ఉన్నారని, అప్పట్లో వహీదా సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ లో చదువుకున్నారన్నారు. తెలుగులో 'రోజులు మారాయి' చిత్రంలో ఏరువాక సాగారో అన్న పాటలో నటించిన వహీదా, అంచెలంచెలుగా ఎదిగి, బాలీవుడ్‌లో అగ్రనటి స్థాయికి ఎదగడం, ఇపుడు దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డు దక్కడంపై నగరవాసుల తరపున శుభాకాంక్షలు తెలిపారు.

CHANGE OF NAME

I GALI DHANAJAYA S/o. Peddi Raju, Age 38 years, Hindu, R/o. Appannadora Palem (Village), Makavarapalem (Mandalam), Anakapalli (Dist). Changing My Name from **GALI DHANAJAYA** (New Name) instead of GALI DHANJAY (Old Name) Hence forth Iam Being Called **GALI DHANAJAYA** (NEW NAME) for All Purposes

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE-CUM-II ADDL. MSJ-CUM-FAMILY COURT AT MEDCHAL-MALKAGJRI DISTRICT AT KUKATPALLY
O.S.No. 71 of 2023

Between:
1. Gudapati Kishore
2. Gudapati Jeyanth
. . . Petitioners/Plaintiffs

And:
1.The M.R.O. Kukatpally Medchal-Malkajgiri Dist
2. All Concern
. . . Respondents / Defendants

NOTICE

The plaintiffs have filed the above suit to declare them as the successors and legal heirs of Late Sunkara Sri Lakshmi who expired on **23-12-2022** person/s who have any claim or claims to be the successor or legal heirs of late Smt. Sunkara Sri Lakshmi have any objections to grant of such relief may approach the above Hon'ble Court either in person or through his/her/their counsel on **20-10-2023 at 10-30 A.M.** and his/her/their objections with documentary evidence/proof or else the matter will be heard and decided accordingly

(By Order of the Court)
Sd/- **AKHILESH MATANGI**
A.SONI
R.ESWAR CHANDER
Advocates,
Plot No. 622, 2nd Floor, Above S.B.I. Bank, Meghana Heights, Mathrusri Nagar, Miyapur, HYD-49
Cell : 9440237512

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
O.S.No 100/2022.

Between:
Sri Vinjamuri Gandhi and others.....Plaintiffs.
And:
Sri Kaligotla Manikyamma and others.....Defendants.
To

Def No 8: Smt Amirapu Seetha Maha Lakshmi W/o V.N.R.C.Prasad, Hindu, aged about 38 Years, Resident of D/No 49-3-4, Maruthi Ashramam, Opposite Atchibabu Nilayam, Lalitha Nagar, Akkayyapalem, Visakhapatnam.

Def No 9: Sri Kaligotla Sanyasi Raju S/o Late Seetharamayya, Hindu, aged about 75 years, Resident of Rampuram Village and Post, Pendurthi Mandal, Visakhapatnam District.

Def No 10 : Sri Kaligotla Lakshmana Rao S/o Late Seetharamayya, Hindu, aged about 69 Years, Resident of Bhramana Street, Cheepuru valasa Village and Post, Kothavalasa Mandal, Vizianagaram District.

Def No 17: Smt Kaligotla Vijaya Lakshmi W/o Late Narasimha Murthy, Hindu, aged about 65 Years, Resident of H/No 9-36, Totha Veedhi, Prathipadu Village and Post, Prathipadu Mandal, East Godavari District.

Def No 18: Sri Kaligotla Narayana Murthy S/o Late Narasimha Murthy, Hindu, aged about 45 Years, Resident of H/No 9-36, Totha Veedhi, Prathipadu Village and Post, Prathipadu Mandal, East Godavari District.

Def No 19: Sri Kaligotla Sri Ram Kumar S/o Late Narasimha Murthy, Hindu, aged about 42 years, Resident of C-2-139, Pinakini Nagar, Sullurupeta, Nellore - 524121.

Def No 24: Sri Kaligotla Sanyasi Vara Prasad S/o Late Kodandaramayya, Hindu, aged about 70 Years, Resident of Bhramana Street, Cheepuruvalasa Village, Cheepuruvalasa Post, Kothavalasa Mandal, Vizianagaram District.

Def No 26: Sri K.K.S.Subramanyam @ Suribabu S/o Late Kodandaramayya, Hindu aged about 52 years, Resident of Bhramana Street, Cheepuruvalasa Village and Post, Kothavalasa Mandal, Vizianagaram District.

Def No 29: Smt Kaligotla Sirisha D/o Late Jogiraju, Hindu, aged about 28 Years Resident of Bhramana Street, Cheepuruvalasa Village and Post, Kothavalasa Mandal, Vizianagaram District

Please take notice that the above named plaintiffs instituted the above matter against you and the same stands posted on **17-10-2023 at 10.30 A.M.** for your appearance. On that date you to appear in person or through an advocate before the said Honourable Court at **10.30 A.M.,** failing which the matter will be heard and determined in your absence as exparte as per law.

BODDU SATYANARAYANA,
BODDU KARTHIK,
ADVOCATES, VIZIANAGARAM.
Phone: 9492019394.
08922-222646.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: ANAKAPALLE
O.S.374/2021

Between:
Sri Dayam Madhusudhana Rao ...Plaintiff
And:
Sri Challa China Pothareddy and others ...Defendants

SUMMONS

To,
D-1: Sri Challa China Pothareddy, S/o. Late Raghava Reddy, Hindu, aged about 40 years, R/at. Desapatrunipalem, Parwada Mandal, Visakhapatnam District.
D-3:Smt. Matangi Venkateswaramma, W/o. Koteswara Rao, Hindu, aged about 56 years, R/at. Qtr No.102/A, CISF Complex, Ukkunagaram, Visakhapatnam.
D-5: Smt. Intivenuka Yashoda, W/o. Manmada Rao, Hindu, aged about 39 years, R/at. D.No.18-58-7, HB Colony, Pedagantyada, Visakhapatnam.

Please take notice that the above named plaintiff filed the above suit seeking permanent injunction and other reliefs. Therefore, please take notice that the above matter stands posted to **20-10-2023** for your appearance. You have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M.** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

(By Orders of the Hon'ble Court)
V.S. PAVAN
Advocate for Plaintiff,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.383/2021

Between:
Padala Usha Rani ...Plaintiff
And:
Smt.Kuppili Padmavathi & another ...Defendants

SUMMONS To,
D-1: Smt. Kuppili Padmavathi, W/o Kuppili Kailasa Prasad, R/at D.No.6-85, Ganesh Nagar, Madhurawada, Visakhapatnam District

Whereas, the plaintiff hereinabove filed the suit against the defendants seeking declaration of right, interest and possession of the plaintiff and for other reliefs. Whereas it is found to the satisfaction of the Hon'ble court that you i.e., the 1st defendant in the suit had been evading receipt of summons in the above suit, consistently. The above mentioned 1st defendant is therefore hereby directed to appear before the Hon'ble VI Addl. Senior Civil Judge Court, Visakhapatnam either in person or through an Advocate or duly Authorized agent, in support of your defence to show cause on **16-10-2023** at **10.30 A.M** (Forenoon) as to why reliefs prayed for should not be granted. Take notice that in case of default to appear before the Hon'ble VI Addl. Senior Civil Judge Court, Visakhapatnam, the suit will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
V.SATISH, Advocate
LIG-55, Lawsons Bay Colony, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT GAJUWAKA
O.S.No. 423 / 2022

Between:
Vangapandu Sukumar . . . Plaintiff
And:
Semarliya Danial . . . Defendant

SUIT NOTICE

To
The Defendant:
Semarliya Danial,
S/o. Sipania,
D.No. 27-D/T-1,
Vadlapudi Railway Colony,
Vadlaudi, Gajuwaka,
Visakhapatnam.

Please take notice that athe above named plaintiff has instituted the above suit against you for recovery of an amount of Rs. 7,72,800/- with interest and costs and other reliefs, and the same stands posted to **5-10-2023** for your appearance either in person or by a pleader on the above said date to **10-30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence eparte as per law.

POTHINA RAMBABU
Advocate,
Main Road, New Gajuwaka,
Visakhapatnam.
Cell : 98480 63531

మహారాజశ్రీ 6వ. అదనపు జిల్లా కోర్టు, విశాఖపట్నం
OS 62/2015

Between: **పిల్ల మంగవేణి** --వాది
and: **తాజ్ బేగమ్ వగైరాలు** --ప్రతివాదులు

సమన్లు

ప్రతివాది-3: షేక్ వల్లీ @ అన్సర్ వల్లీ, S/o లేటు అబ్దుల్ నబీ, ముస్లిమ్, Aged 24 years, R/d D/No:-45-1-20/1, ముస్లిం తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, విశాఖపట్టణం.
ప్రతివాది-4: షేక్ గౌస్ @ మహబూబ్ సుబానీ S/o లేటు అబ్దుల్ నబీ, ముస్లిమ్,Aged 21 years, R/d D/No:-45-1-20/1, ముస్లిం తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, విశాఖపట్టణం.

దావా పరిహార నిమిత్తము మీ మీద పైన వివరించిన వ్యాజ్యము వాది దఖలు పరిచినందున సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు గాను మీరు ఇందువలన **తే 03-11-2023 దీన పగలు 10:30 గం॥లకు** స్వతహగ లేఖ వఖీలు గారి ద్వారా ఈ కోర్టులో హాజరు అయ్యేటట్లు ఇందువలన మీకు ఆజ్ఞాపించడమైనది. పైన చెప్పబడిన **03-011-2023** మీరు గానీ మీ తరుపు వఖీలు గానీ హాజరు కాకూండా తప్పిన యెడల మీ పరోక్షమందు పై వ్యాజ్యాము విమర్శను చేసి తీర్మాణించుటమగునని మీరు తెలుసుకోవలసినది.

A. RAJ KUMAR
A. ANN SUSMITHA
K. PADMA
ADVOCATES, VISAKHAPATNAM,
CELL: 98488339697,7386324420.

వెంకటేశ్వరమెట్టలో మురుగు నీరు



ఇళ్లకు ఆనుకొని నిల్వచేరిన మురుగు నీరు

ప్రజాశక్తి -తగరపువలస : జీవిఎంసి ఒకటో వార్డు హైవేకు ఆనుకుని ఉన్న వెంకటేశ్వరమెట్ట వాసులు ఎంతో కాలంగా మురుగు నీటి సమస్యతో అవస్థలు పడుతున్నారు. ఇక్కడ సుమారు వంద కుటుంబాలు నివసిస్తున్నాయి. పట్టణ పరిధిలో గల పలు ప్రాంతాల్లో వాడుక, వర్షపు నీరు వెంకటేశ్వరమెట్ట ఇళ్లకు ఆనుకుని తటాకాన్ని పోలిన కాల్వ ద్వారా మురుగు నీరు వస్తోంది. ఈ నీరు వెళ్లే మార్గం లేక ఇళ్లకు అనుకుని నిల్వ ఉండడంతో చెరువును తలపించేలా మారింది.

ఓ వైపు దుర్వాసన... మరో వైపు దోమల బెడద పట్టని జివిఎంసి అధికారులు

దుర్వాసన.. దోమల బెడద...

మురుగు నీరు నిల్వ ఉండడంతో ఓ వైపు దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళ దోమల బెడదతో కంటి మీద కునుక ఉండడం లేదు. మురుగు నీరు మళ్లించేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సామాజిక భవనం మంజూరుచేయాలి

వెంకటేశ్వరమెట్ట వద్ద సామాజిక భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఇక్కడ ప్రభుత్వ స్థలం ఉన్నందున సామాజిక భవనం మంజూరు చేయాలని కోరుతున్నారు.

దుర్వాసనతో ఇబ్బందులు



మురుగు నీటి సమస్య ఏనాటి నుంచో పట్టి పీడిస్తోంది. ఒక్కో సారి భోజనం తిన్నా సహించడం లేదు. ఇబ్బంది పడుతున్నాం.

సరగడ దుర్గ

మురుగు నీటిని మళ్లించాలి



మురుగు నీరు మళ్లించేలా శాశ్వత చర్యలు చేపట్టాలి. కొండవాలు ప్రాంతం కావడంతో వర్షపు నీరు ప్రవాహంలా వస్తోంది. దీనికి మురుగు నీరు తోడై చెరువును తలపించేలా ఆ ప్రాంతం ఉంటోంది.

తమ్మిన రమణమ్మ

నేరాలు ఘోరాలు

పిడుగు పడి పశువుల పాక దగ్ధం

- రెండు ఆవులు మృతి

ప్రజాశక్తి **-కోటవురట్ల:** మండలంలోని రాజుపేట గ్రామంలో గురువారం పిడుగు పడటంతో పెంటకోట సత్తిబాబుకు చెందిన పశువుల పాక దగ్ధమైంది. దీంతో, గడ్డివాము, రెండు ఆవులు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.సుమారు నాలుగు లక్షల ఆస్తి నష్టం సంభవించి ఉందని, పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

నాటు సారా స్థావరాలపై దాడి

ప్రజాశక్తి **-రావికమతం:** నాటు సారా స్థావరాలపై దాడి చేసి వెయ్యి లీటర్ల సారా పులుపును ధ్వంసం చేసినట్లు రావికమతం ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలంలో కొట్నాపల్లి కొండ పరిసర ప్రాంతాల్లో పర్యటించిన పోలీసులు పులుపును గుర్తించి వాటిని ధ్వంసం చేశారన్నారు. సారా తయారు చేసినా విక్రయించినా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

విద్యార్థి అదృశ్యం

ప్రజాశక్తి **-మధురవాడ :** పోతినమల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థి అదృశ్యమైనట్లు సిఐ వై.రామకృష్ణ తెలిపారు. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం తాళ్లవలస గ్రామానికి చెందిన సాయితేజ మారికవలస వద్ద ఉన్న చైతన్య కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. వినాయక చవితి కోసం ఇంటికి వెళ్లాడు. తర్వాత తిరిగి తన మిత్రుడు హేమంత్‌తో కలిసి కళాశాలకు బయలుదేరారు. మారికవలస వద్ద ఇద్దరూ బస్ దిగారు. బస్సు దిగాక సాయితేజ బంధువుల ఇంటికి వెళ్లివస్తానని చెప్పి హేమంత్ నుంచి రూ.200 తీసుకున్నాడు. తర్వాత హేమంత్ కళాశాలకు వెళ్లిపోయాడు. సాయితేజ కళాశాలకు రాకపోవడంతో యాజమాన్యం విద్యార్థి తండ్రికి సమాచారమందించారు. విద్యార్థి తండి గోపి పోలీసులకు ఫిర్యాదు చేశారు. హెచ్‌సి రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గిరిజన విద్యార్థికి వైద్య సీటు



కె.ఇస్సా

ప్రజాశక్తి **-మధురవాడ :** మారికవలసలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థలో చదువుకొని నీట్ -2023 ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులల్లో ఈదులబయలు గ్రామానికి చెందిన కె.ఇస్సా వైద్య సీటు సంపాదించాడు. కె.సత్తిబాబు, మహేశ్వరి కుమారుడైన ఇస్సా నీట్‌లో 420 మార్కులు సాధించాడు. ఆలిండియా ఎస్‌టి కేటగిరీలో 3073వ ర్యాంకు వచ్చింది. విశాఖపట్నం ఎన్‌ఆర్ఐ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఇస్సా 5వ తరగతి వరకు ఎంపిపి స్కూల్ చిన్నకొత్తూరు గ్రామంలోనూ, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు డౌనూరు ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్, నీట్ శిక్షణను గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ మారికవలసలో విద్యనభ్యసించాడు.

ఎంబిబిఎస్ మొదటి విద్యా సంవత్సర ఫీజు రూ.1,65,500ను రూ. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ అందించి విద్యార్థికి ఆర్థిక సహాయం చేసినట్లు శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ శివప్రసాద్ తెలిపారు. గిరిజన విద్యార్థులు తమ శిక్షణా సంస్థ నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో పోటీ పడి ఎంబిబిఎస్ సీటు సంపాదించడం అభినందనీయమన్నారు. శిక్షణా సంస్థను, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఎఎస్‌ఆర్ జిల్లా కలెక్టర్‌కు, పాడేరు ప్రాజెక్టు అధికారికి ధన్యవాదాలు తెలిపారు.

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి-సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామిని గురువారం ఏపీ హైకోర్టు జడ్జి దుప్పల వెంకటరమణ, జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ దంపతులు వేరువేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి, ఎఇఒ డి.భ్రమరాంబ, పర్యవేక్షకులు త్రిమూర్తులు స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారిని ఆలయ అధికారులు సాలువతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు.

ఎమ్ఎస్.స్వామినాథన్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖపట్నం: భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎమ్ఎస్.స్వామినాథన్ మృతి పట్ల గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో పాటు పరిశోధనల ద్వారా ఆహర ఉత్పత్తుల వృద్ధి సాధించడం సాధ్యమని ఎమ్ఎస్.స్వామినాథన్ చాటిచెప్పారని, తన ఫౌండేషన్ ద్వారా వ్యవసాయ పరిశోధనలను ప్రోత్సహించారని కొనియాడారు. డాక్టర్ ఎమ్ఎస్.స్వామినాథన్ సేవలను గుర్తిస్తూ 2012 సంవత్సరంలో గీతం ఫౌండేషన్ అవార్డు అందజేశామని తెలిపారు. యువతలో స్ఫూర్తిని నింపిన డాక్టర్ స్వామినాథన్ మృతి తీరని లోటని, ఆయన కుటుంబ సభ్యులకు గీతం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వ్యవసాయ రంగానికి తీరని లోటు : సిఐటియు

విశాఖ కలెక్టరేట్, అనకాపల్లి : ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్.స్వామినాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు గురువారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనలో బెంగాల్‌లో చూసిన ఆకలి చావులకు ఆయన చలించిపోయారని, వైద్య విద్య అధ్యయనాన్ని ఆపివేసి వ్యవసాయ, ఆహార సమస్యను తీర్చాలని వ్యవసాయ శాస్త్రాన్ని అధ్యయనం చేసి జన్యు శాస్త్రవేత్తగా ఎదిగారని తెలిపారు. అనేక అంతర్జాతీయ వ్యవసాయ సంస్థలలో పనిచేసి దాదాపు 49 యూనివర్సిటీల నుండి డాక్టరేట్ డిగ్రీలు పొందారన్నారు. రైతాంగ ఆత్మహత్యలు నివారించడానికి ఆయన అనేక విలువైన సూచనలు అందించారని తెలిపారు.

నక్కపల్లి: వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ మృతి భారతదేశ రైతాంగానికి, వ్యవసాయ రంగానికి తీరని లోటు అని ఏపీ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.అప్పారావు, ఎం.అప్పలరాజు తెలిపారు.స్వామినాథన్ మృతికి సంతాపం తెలుపుతూ, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో నూతన వరి వంగడాలను సృష్టించి అధికోత్పత్తికి తోడ్పడిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు.వ్యవసాయ కమిషన్ ఛైర్మన్‌గా ఎన్నో విలువైన సూచనలు చేశారని తెలిపారు. ఆయన అనేక అవార్డులు అందుకున్నారని పేర్కొన్నారు.

వర్సిటీల్లో అంతరిక్ష పరిశోధనలకు ఇస్రో సహకారం

శాస్త్రవేత్త ప్రదీప్‌కుమార్



ఇస్రో శాస్త్రవేత్తను సత్కరిస్తున్న గీతం ప్రతినిధులు

ప్రజాశక్తి-మధురవాడ : విద్యార్థులు, యువ పరిశోధకులు చంద్రయాన్ వంటి అంతరిక్ష ప్రయోగాల విజయాల నుంచి స్ఫూర్తి పొందుతున్నారని, వారిని ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయాలలో అంతరిక్ష శాస్త్ర పరిశోధనలకు ఇస్రో సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని ఇస్రో అట్మాస్ఫియరిక్ అండ్ స్పేస్ సైన్స్ ఏవియానిక్స్ చెక్ అవుట్ డివిజన్ డిప్యూటీ డైరక్టర్ ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్, ఇఇసిఇ విభాగం సంయుక్తంగా గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడారు. ప్రపంచంలోని వివిధ దేశాలు వందకు పైగా అంతరిక్ష ప్రయోగాలు జరిపినప్పటికి చంద్రుడిపై నీటి జాడలను గుర్తించిన ఘనత మాత్రం భారత్‌కే దక్కిందని చెప్పారు. ఈ ఏడాది రష్యా, జపాన్ తదితర దేశాలు చేసిన ప్రయోగాలు విఫలం కాగా ఇస్రో చంద్రయాన్ విజయం సాధించడం వెనక వైఫల్యాల నుంచి నేర్చుకున్న పాఠాలు కారణం అన్నారు. భారత అంతరిక్ష ప్రయోగాలు విజయ వంతం కావడంతో ఇతర దేశాలు సహకారం కోరుతూ ముందుకు వస్తున్నాయని తద్వారా పెద్దఎత్తున ఆర్థిక వనరులు లభిస్తాయని పేర్కొన్నారు. అంతరిక్ష ప్రయోగాలలో ఉపగ్రహాల బరువును నిర్ధేశించడంలో ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానం గురించి ఆయన వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ విక్రమ్ సారాబాయ్ వేసిన పునాది ఫలితంగా భారత దేశం అంతరిక్ష రంగంలో దూసుకు వెళుతోందని అన్నారు. కార్యక్రమంలో ఇఇసిఇ విభాగాధిపతి ప్రొఫెసర్ బి.సెవెన్త్‌లైన్, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జిసిజిసి) డైరక్టర్ వంశీ కిరణ్ సోమయాజుల, డాక్టర్ ఉమాదేవి, డిప్యూటీ డైరక్టర్ ఎ.అనిల్ కుమార్, కాంపిటెన్స్ డెవలప్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ రోజినా మాథ్యూస్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, వివిధ విభాగాల అధ్యాపకులతో సమావేశమయ్యారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న కళాశాల ఛైర్మన్ నరసింగరావు

ఆలోచనలు సృజనాత్మకంగా ఉండాలి

- శ్రీకృష్ణ కళాశాల ఛైర్మన్ నరసింగరావు

ప్రజాశక్తి **-తగరపువలస :** ఆలోచనలు సృజనాత్మకంగా ఉండాలని స్థానిక బొగ్గు రోడ్డులో గల శ్రీ కృష్ణ జూనియర్, డిగ్రీ కళాశాల ఛైర్మన్ బి.నరసింగరావు విద్యార్థులకు పిలుపు నిచ్చారు. జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలను కళాశాల ఛైర్మన్ నరసింగరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తమ కళాశాల విద్యార్థులు చదువులోనే గాకుండా క్రీడల్లోనూ అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. అధ్యాపకులు, సిబ్బంది నిర్విరామ కృషి వల్లనే తమ కళాశాలకు, ఇంతటి పేరు ప్రతిష్టలు దక్కాయన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, అధ్యాపకులను ఛైర్మన్ సత్కరించి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

2 నుంచి జూలో వన్యప్రాణి వారోత్సవాలు

ప్రజాశక్తి **- ఆరిలోవ :** ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాలలో అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించనున్నట్టు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా తెలిపారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు జూ పార్కులో వన్యప్రాణుల సంరక్షణ, జీవ వైవిధ్యంపై అవగాహన పెంచడంతో పాటు అన్ని వయస్సుల సందర్శకులకు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించే కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఫొటో గ్రఫీ పోటీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు 12 ఏళ్ల లోపు చిన్నారులకు జూ పార్కులో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు తెలిపారు.

అథ్లెటిక్ మీట్‌లో హరిత ప్రతిభ



హరితను అభినందిస్తున్న కళాశాల ప్రతినిధి

ప్రజాశక్తి -ఉక్కునగరం : ఎంఎవిపి జూనియర్ కళాశాలలో బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బి.హర్షిత గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ మీట్‌లో జావలిన్ త్రోలో రెండో బహుమతి, హ్యాక్సాత్రోన్‌లో మొదటి బహుమతి సాధించింది. ఈ మేరకు కళాశాల యాజమాన్యం విద్యార్థినిని అభినందించింది. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించింది.

నేషనల్ గ్రాప్లింగ్ రెజ్లింగ్‌కు మధురవాడ క్రీడాకారుడు

ప్రజాశక్తి -మధురవాడ : హరియానాలోని రొహతక్‌లో ఈ నెల 28 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే నేషనల్ గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2023కు మధురవాడ ప్రాంతానికి చెందిన జమ్ము హరి ఎంపికయ్యాడని కోచ్‌లు ఎం.సురేష్, సుకుమార్‌సంపత్ తెలిపారు. క్రీడాకారుని కనకదుర్గ కేటరింగ్ అధినేత కొర్రాయి సురేష్ అభినందించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. మరెన్నో విజయాలు సాధించాలని, తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

మూడో రోజుకు క్లాప్ డ్రైవర్ల సమ్మె

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి క్లాప్ డ్రైవర్లు ఈ నెల 26వ తేదీ నుంచి చేపట్టిన సమ్మె గురువారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఏడో వార్డు కార్యాలయం వద్ద గురువారం కార్మికులు బైఠాయించారు. ఈ సందర్భంగా సిఐటియు మధురవాడ జోన్ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, ఎస్.చిన్న, కె.సన్నీ మాట్లాడుతూ, ఏడాదిగా పోరాటం చేస్తున్నా సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.అశోక్, పి.శ్రీను, బి.శివ, రాంబాబు, డ్రైవర్లు పాల్గొన్నారు.

వైభవంగా అనంతుని చతుర్దశి వేడుకలు

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయంలోనూ, కొండ దిగువన ఉన్న కుంతీ మాధవ స్వామి ఆలయంలోనూ అనంత చతుర్దశి వేడుకలు ఇఒ నానాజీబాబు ఆధ్వర్యాన గురువారం వైభవంగా జరిగాయి. దీనిలో భాగంగా 135 మంది అనంత వ్రతాలు జరిపించుకున్నారు. ఉదయం 5 గంటల నుంచి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఏడున్నర గంటలకు అనంతపద్మనాభ స్వామి వ్రతాలు ప్రారంభమయ్యాయి. విజయనగరం వెంకటేశ్వర స్వామి ఆలయం, రామతీర్థం నుంచి వేద పండితులను రప్పించి ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల దంపతులు, స్థానిక ఎంపిపి రాంబాబు దంపతులు కొండపైకి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. పద్మనాభం ఎంపిడిఒ ఎం.విజయకుమార్ దంపతులు పాల్గొన్నారు.

పట్టుదల ఉంటే విజయం సొంతం

ప్రజాశక్తి -తగరపువలస : పట్టుదల ఉంటే విజయం సొంతమవుతుందని ఫ్రెండ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యవర్గ సభ్యులు పి.శివకుమార్ విద్యార్థులకు సూచించారు. సొసైటీ ఆధ్వర్యాన ఎన్‌ఎంఎంఎస్‌లో ఉచిత శిక్షణ పొందుతున్న 115 మంది విద్యార్థులకు భౌతిక శాస్త్రంలో పలు అంశాలపై మెలకువలను వివరించారు. అనంతరం శివకుమార్‌ను సన్మానించారు. శివకుమార్ స్థానిక బొగ్గు రోడ్డు వార్డు సచివాలయంలో కార్యదర్శిగా పని చేస్తున్నారని ఎన్‌ఎంఎంఎస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గంటాన మోహనరావు, ప్రధాన కార్యదర్శి రేఖ అప్పారావు, ఉపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, వైవి.రమణ, శ్రీను పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీలు ఏర్పాటు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యాన స్థానికంగా పలు ప్రదేశాల్లో సుమారు రూ.2లక్షల విలువైన 23 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. విద్యా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కామర్స్ పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.కామేశ్వరరావు, ఇటీవల కాలంలో మృతిచెందిన ఎన్ జగన్నాథం కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన బెంచీలను జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము ప్రారంభించారు. ఇందుకు గాను ఫాబ్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ ప్రతినిధి ఎం.సూర్యశ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.జనార్ధనరావు, డాక్టర్ కాళ్ల లావణ్య, కాళ్ల సన్నీ, వి.సత్యనారాయణ, కె.నరేంద్రకుమార్, కె.అశోక్ పాల్గొన్నారు.

ఎయులో ఆరిట్ జాతీయ సదస్సు ప్రారంభం

మెడికల్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు : వీసీ ప్రసాదరెడ్డి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆరిట్ - 2023 జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. బీచ్ రోడ్డులోని ఏయూ సాగరిక కన్వెన్షన్లో రీసెంట్ ట్రెండ్స్ ఆన్ అప్లికేషన్స్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ టెక్నాలజీస్ అంశంపై ఏయూ న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగం, నేషనల్ అసోసియేషన్ ఫర్ అప్లికేషన్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ ఇన్ ఇండస్ట్రీ (నారీ) సంయుక్తంగా నిర్వహించిన ఆరిట్-2023 జాతీయ సదస్సును నిర్వహించారు. ఎన్‌ఎస్‌టిఎల్ శాస్త్రవేత్త డాక్టర్ అబ్రహం వర్గీస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రేడియేషన్ టెక్నాలజీలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకొని ఆవిష్కరణలు, నూతన పోకడలు దిశగా యువ శాస్త్రవేత్తలు కృషిచేయాలని సూచించారు. సర్ సివి.రామన్, ఆచార్య సిఆర్ రావు ఈ రంగంలో చేసిన పరిశోధనల గురించి వివరించారు. వారి స్ఫూర్తితో యువత మరిన్ని ఆవిష్కరణలు చేయాలన్నారు.

విసి ఆచార్య పివిజిడి.ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ, రేడియేషన్ టెక్నాలజీ ద్వారా అద్భుతమైన సాంకేతిక ప్రగతి సాకారం అవుతుందన్నారు. ఈ దిశగా యువత, పరిశోధకులు ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నట్లు చెప్పారు. స్టాన్ఫోర్డ్ సిలికాన్ వ్యాలీ మాదిరిగా ఇన్నోవేషన్స్, ఆవిష్కరణల దిశగా యువతను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.



సదస్సు వివరాల సంచికను ఆవిష్కరిస్తున్న అతిథులు

రేడియో ఐసోటోప్స్, రేడియేషన్ టెక్నాలజీ ప్రాధాన్యత పెరుగుతున్నందున అందుకు అనుగుణంగా యువ పరిశోధకుల ఆవిష్కరణలు ఉండాలన్నారు. ఈ సందర్భంగా సదస్సు వివరాల సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రదీప్ ముఖర్జీ, నారీ ప్రధాన కార్యదర్శి పీజే ఛాండీ, సదస్సు చైర్మన్ ఆచార్య ఎ.దుర్గాప్రసాదరావు, న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య ఎవి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

కలెక్టరేట్ (విశాఖ) : జగత్ ప్రవక్త మహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జయంతి వేడుకైన ఈద్ ఏ మిలాద్-ఉన్-నబిని ముస్లిం సోదరులు గురువారం నగరంలో ఘనంగా జరుపుకున్నారు. సీరత్ కమిటీ ఆధ్వర్యాన నిర్వహించిన వేడుకలలో వివిధ మసీదులకు చెందిన ముస్లిములు నగరంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. పూర్ణా మార్కెట్ స్ప్రింగ్ రోడ్డులోని రిజర్వులైన్ మసీదు వద్ద ప్రారంభమైన శాంతి ర్యాలీ డాల్ఫిన్ జంక్షన్, మహిళా కళాశాల, సెవెన్ హిల్స్, జగదాంబ జంక్షన్ మీదుగా వన్‌టౌన్‌లోని హజ్రత్ ఇషాక్ మదిని ఔలియా రహితుల్లాలై దర్గా వరకు సాగింది. ర్యాలీలో ఇస్లామిక్ జెండాలు చేతబట్టిన చిన్నారులు, తెల్లటి గుర్రాలు, ఒంటెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీలో పాల్గొన్న ముస్లిములు ప్రవక్త సూక్తులను పెద్ద పెట్టున బిగ్గరగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీరత్ కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ లతీఫ్, వైసిపి నేత ఫారూకి, కార్పొరేటర్లు బర్కత్ అలీ, మొహమ్మద్ సాధిక్, టిడిపి నేత మహమ్మద్ నజీర్, కాంగ్రెస్ నేత హైదర్ అలీ సింకా, మెహబూబ్ షరీఫ్, ఆసిఫ్ తదితరులు మాట్లాడుతూ, నేడు సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు జగత్ ప్రవక్త మహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం 1400 సంవత్సరాల క్రితమే పరిష్కారం చూపించారని, ఆయన బోధనలు ప్రపంచ ప్రజలందరికీ ఆదర్శప్రాయమన్నారు. ర్యాలీ అనంతరం ఇషాక్ మదిని ఔలియా రహమతుల్లా అలై దర్గా ముస్లిం మత గురువులు వద్ద ఫాతిహా నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా నగర పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.



జగదాంబ జంక్షన్‌లో ర్యాలీ చేస్తున్న ముస్లిములు

యలమంచిలి : మహ్మద్ ప్రవక్త జయంతి (మిలాద్ ఉన్ నబీ) వేడుకలు యలమంచిలి జామియా మిలియా మజ్జిద్‌లో ఘనంగా నిర్వహించారు. మసీదులో ప్రార్ధనల అనంతరం మెయిన్‌రోడ్డుపై ప్రవక్త సూక్తులు వల్లిస్తూ సుమారు వంద మంది ముస్లిం సోదరులు ఊరేగింపు జరిపారు. పిల్లలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మసీదు సంఘం అధ్యక్షులు షేక్ బాబ్జీ, కార్యదర్శి కన్నాసాహెబ్, మెహబూబ్, కరంతుల్లా, షేక్ దరయా పాల్గొన్నారు.

కశింకోట : మహమ్మద్ ప్రవక్త జయంతి వేడుకలు మండలంలోని కశింకోట నూరి మసీదు, అబ్దుల్ అజిషా ఖాదరి దర్గాలో, బయ్యవరం అన్సర్ మదిని ఔలియా దర్గాలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ర్యాలీలు చేపట్టారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎస్‌కె.బాబర్, అబ్దుల్ కలాం ఆజాద్, మౌలానా నసీం, మక్బూల్, మౌలానా జాఫర్, ఎస్‌కె.బుఖారి, సయ్యద్ సలీం, సయ్యద్ తాజుద్దీన్, అబ్దుల్ మజీద్, నూర్‌నబి, సయ్యద్ రహమతుల్లా, ఎస్ఎంఎస్ ఆలీ, ఎంఎ రబ్బాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని మేజర్ పంచాయతీ ఏఎల్ పురంలో మహా ప్రవక్త హజ్రత్ మహమ్మద్ పుట్టినరోజు సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మసీదు నుండి ముస్లిం సోదరులు అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్తల జీవిత విశేషాలను మసీదు గురువు కరీం వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అందరూ ఉన్నా అనాథాశ్రమంలోనే..

కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న బంగారమ్మ

మానవతా విలువలు మంటగలుస్తున్నాయంటున్న స్థానికులు

ప్రజాశక్తి -ఆనందపురం : నేటి సమాజంలో మానవతా విలువలు మంట గలిసేలా కొన్ని సంఘటనలు ఎక్కడోఒక చోట దర్శనమిస్తూనే ఉన్నాయి. ఇలాంటి ఘటనే ఆనందపురం మండలం గిడిజాల పంచాయతీ వేమగోట్టిపాలెంలో చోటుచేసుకుంది. భర్త, కుమారులు ఉన్నా ఆధరణకు నోచుకోక ఒక మహిళ కేన్సర్‌తో బాధపడుతూ అనాథాశ్రమంలో జీవనం వెళ్లదీస్తోంది.

మండలంలోని వేమగోట్టిపాలెం గ్రామానికి చెందిన కోరాడ బంగారమ్మ (50)కు భర్త అప్పారావు, ఇద్దరు కుమారులు అప్పలరాజు (33), అప్పలశ్రీను (31) ఉన్నారు. బంగారమ్మకు వివాహమైనప్పటి నుంచీ భర్త అప్పారావు మందు తాగుతూ అనునిత్యమూ ఆమెను మానసికంగా, శారీరకంగానూ వేధిస్తుండేవాడు.



బంగారమ్మ

అయిననూ బంగారమ్మ భరిస్తూనే వచ్చింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారులు ఎదిగొచ్చిన తర్వాత అయినా భర్త ప్రవర్తనలో మార్పు వస్తుందని ఆశతో జీవనం సాగించింది. అనేకసార్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లోనూ, గ్రామ పంచాయతీ పెద్దల వద్ద అనేక సార్లు పంచాయతీలు పెట్టినా భర్త ప్రవర్తనలో మార్పు రాలేదు. ఎదిగిన కుమారులైనా తనకు అండగా ఉంటారనుకున్న ఆమెకు నిరాశే ఎదురైంది. కుమారులు కూడా పట్టించుకోకపోవడంతో మనో వ్యాధికి గురై ఆరోగ్యం క్షీణించింది. ఆరు నెలల క్రితం కడుపులో కేన్సర్ ఉన్నట్లు డాక్టర్లు గుర్తించి, వైద్యం చేయించమని కుటుంబీకులకు సూచించారు. బంగారమ్మ అక్క, నరవ గ్రామానికి చెందిన లంక సూజ్యం ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించింది. మెరుగైన వైద్యం అందించవలసిన భర్త కుమారులు తల్లిని విశాఖపట్నం ఎన్నారై ఆస్పత్రికి తీసుకెళ్లి వదిలివేశారు. దీంతో ఆమె అక్క టిఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని నిరాశ్రయుల ఆశ్రమంలో చేర్చారు. ఆ కుటుంబానికి సుమారు 6 ఎకరాల భూమి, ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ అనాదగా బంగారమ్మ జీవనం సాగిస్తోంది. మానవ హక్కుల కమిషన్, మానవతా వాదులు, స్వచ్ఛంద సంస్థలు బంగారమ్మ గాధను తెలుసుకొని ఆమెకు వైద్యం అందించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోకుంటే..

గోవాడ సుగర్స్ మనుగడ ప్రశ్నార్థకమే!



- ఫ్యాక్టరీ పరిధిలో కీలక నేతలున్నా.. సహకారం అంతంత మాత్రమే
- తగ్గిన చెరుకు సాగు
- వాగ్దానాలకే పరిమితమైన అనుబంధ పరిశ్రమలు - నేడు మహాజన సభ

ప్రజాశక్తి-చోడవరం

రాష్ట్ర సహకార చక్కర కర్మాగారాల్లోనూ, దక్షిణాది రాష్ట్రాల్లోనూ అగ్రగామిగా ఉంటూ వస్తున్న గోవాడ (చోడవరం) చక్కెర కర్మాగారం భవిష్యత్తు నేడు ప్రశ్నార్థకంగా కానుందా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. 2023-24 క్రషింగ్ సీజన్ను ఎలాగోలా గట్టెక్కించే ప్రయత్నం చేసినా, సార్వత్రిక ఎన్నికల అనంతరం 2024-25 సీజన్ నుండి ఫ్యాక్టరీని తిప్పడం సాధ్యమవుతుందా? అన్న చర్చ అటు రైతులు, ఇటు కార్మికవర్గంలో మొదలైంది. ప్రస్తుత పరిస్థితులు ఆ అనుమానాలకు ఊతమిచ్చినట్లుగా ఉన్నాయి. శుక్రవారం జరగనున్న ఫ్యాక్టరీ మహాజన సభలో ప్రభుత్వం తీపి కబురు చెబుతుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

5 లక్షల 50 వేల టన్నుల చెరుకు క్రషింగ్ జరిపిన చరిత్ర ఉన్న చోడవరం సుగర్ ఫ్యాక్టరీలో గత సీజన్లో 2లక్షల 21వేల టన్నులు మాత్రమే క్రషింగ్ చేసింది. కార్మికుల జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులు అన్నీ గతం మాదిరిగా అవుతున్నాయి. దీంతో ఉత్పత్తి వ్యయానికి, అమ్మకం ద్వారా వచ్చే ఆదాయానికి మధ్య వ్యత్యాసం కనబడుతోంది. 100 కిలోల పంచదార తయారు చేయడానికి రూ.3,800 ఖర్చవుతుండగా, అమ్మకం ద్వారా రూ.3,200 మాత్రమే వస్తోంది. దీంతో 100 కిలోల పంచదార ఉత్పత్తి దగ్గర రూ.600 నష్టపోవాల్సి వస్తుందని, అందువల్లే సకాలంలో రైతులకు పేమెంట్లు చేయలేకపోతున్నామని యాజమాన్యం చెబుతోంది. గడిచిన సీజన్కు సంబంధించి టన్నుకు రూ.2,500 చొప్పున రైతులకు ఇప్పటి వరకు బట్వాడా జరిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన చెరుకు మద్దతు ధర ప్రకారం ఇంకా రైతులకు టన్నుకు రూ.321 చొప్పున ఇవ్వాల్సి ఉంది. ఫ్యాక్టరీ గేటుకు నేరుగా చెరకు సరఫరా చేసిన రైతులకు అదనంగా మరో రూ.50 కలిపి ఇవ్వవలసి ఉంది. కార్మికులకు రావలసిన ఇన్సెంటివ్తో పాటు జీతభత్యాలు మొత్తం రూ.12 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి.

తగ్గిన చెరుకు సాగు విస్తీర్ణం

చోడవరం, మాడుగుల నియోజకవర్గాలు పూర్తిగా, అనకాపల్లి నర్సీపట్నం నియోజకవర్గాల్లో కొంత భాగం చోడవరం సుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో గతంలో 32 వేల ఎకరాల్లో చెరుకు సాగు కాగా, 20 కాటాల ద్వారా ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేసేవారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు సాగు 10వేల ఎకరాలకు పడిపోయింది. పెట్టుబడులు పెరగడం, గిట్టుబాటు ధర, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాయం లేకపోవడం, సకాలంలో రైతులకు పేమెంట్లు చెల్లించకపోవడం, కూలీల కొరత వంటి కారణాల వల్ల రైతులు చెరుకు సాగును వదిలి, సరుగుడు, యూకిప్టస్ వంటి దీర్ఘకాలిక తోటల వైపు వెళుతున్నారు. టన్ను చెరుకుకు రూ.4,500 ఇస్తే తప్ప సాగు సాధ్యం కాదని రైతులు చెబుతున్నారు.

పాలకవర్గాల అవినీతి

ఫ్యాక్టరీ మనుగడ కుంటి పడడానికి పాలకవర్గాలు, అధికారుల అవినీతి కూడా ఒక భాగమని పలువురు రైతులు అంటున్నారు. హుదూద్ తుఫానులో తడిచిన పంచదార బస్తాల అమ్మకాల్లోనూ, మలాసిస్ అమ్మకాల్లోనూ చోటుసుకున్న అవినీతిపైనా, కర్మాగారానికి అవసరం లేని పెట్టుబడులు పెట్టి కమీషన్లు కాజేయడం వంటి వాటిపైనా పలు మహాజన సభల్లో రైతులు నిలదీశారు కూడా. వీటన్నింటి పైనా గతంలో కమిషన్ వేసి విచారణ చేపట్టినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

కీలక ప్రజా ప్రతినిధులున్నా ప్రగతి సున్నా

చోడవరం చక్కర కర్మాగారం పరిధిలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తదితర కీలక ప్రజాప్రతినిధులు ఉన్నారు. విశేషమేమిటంటే వీరు ముగ్గురు ఈ ఫ్యాక్టరీలో సభ్య రైతులే. అయినా ఫ్యాక్టరీ మనుగడకు వీరు సహకారం అనుకున్న స్థాయిలో లేకపోవడంతో నేడు కర్మాగారం ఈ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటుంది. ఫ్యాక్టరీ విషయంలో గతంలో టిడిపి ప్రభుత్వ తీరుపై అనేక విమర్శలు చేసిన వీరు, అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లలో ఫ్యాక్టరీ స్థితిగతులను ఏమాత్రం మార్చలేకపోయారు. గిట్టుబాటు ధర లేదు సరికదా చెరుకు సరఫరా చేసిన రైతులకు సకాలంలో పేమెంట్లు కూడా చేయలేని స్థితి నేడు నెలకొంది. ప్రభుత్వ గ్యారంటీతో అరకొరగా అప్పు అందుతున్నా, అది ఫ్యాక్టరీ అవసరాలు పూర్తిస్థాయిలో తీర్చలేక పోతుంది.

ఏర్పాట్లు పరిశీలించిన డిఎస్పి

చోడవరం : శుక్రవారం జరగనున్న రైతుల సర్వసభ్య సమావేశం ఏర్పాట్లును అనకాపల్లి డిఎస్పి సుబ్బరాజు గురువారం పరిశీలించారు. ఫ్యాక్టరీ ఆవరణను పరిశీలించి సభా ఏర్పాట్లను ఎమ్డి వి సన్యాసినాయుడును అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని స్థానిక సిఐ బి శ్రీనివాసరావును ఆదేశించారు. గతంలో మహజనసభలో ఘర్షణలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఎటువంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పర్యవేక్షిస్తున్నట్లు డీఎస్పీ సుబ్బరాజు తెలిపారు.

వాగ్దానాలకే పరిమితమైన అనుబంధ పరిశ్రమలు

ఫ్యాక్టరీకి అదనపు ఆదాయం తెచ్చేందుకు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయవలసి ఉంది. ఈ దిశగా కార్యాచరణ చేపట్టడానికి అనేకమార్లు మహాజన సభల్లో ప్రజా ప్రతినిధులు రైతులకు వాగ్దానం చేశారు కూడా. ఇథనాల్ ప్లాంట్, డిస్టలరీ, బెల్లంతో ఇతర ఉత్పత్తులకు సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేయొచ్చు. కాని ఆ దిశగా అడుగులు పడకపోవడంతో ఫ్యాక్టరీ మరింతగా కష్టాల్లో కూరుకుపోతుంది. చెరుకు సాగు పెరిగితే తప్ప ఫ్యాక్టరీకి బాగు జరగదన్నది వాస్తవం. ప్రభుత్వం సహకారం అందిస్తే తప్ప ఫ్యాక్టరీ మనుగడ సాధ్యం కాదు. సార్వత్రిక ఎన్నికల ముందు జరిగే ఈ మహాజన సభలో రైతులు మళ్లీ చెరుకు సాగు వైపు వెళ్లేలా ప్రజా ప్రతినిధుల నోటి వెంట ఏ తీపి కబురు వస్తుందోనని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ఫ్యాక్టరీ ఆధునికీకరణ, బకాయిలపై రైతు సంఘం వినతి



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

చోడవరం : చోడవరం చక్కెర కర్మాగారాన్ని ఆధునికీకరించాలని, రైతులు, కార్మికులకు ఇవ్వాల్సిన రూ.12 కోట్లు బకాయిలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఫ్యాక్టరీ ఎమ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. టన్ను చెరుకు ఉత్పత్తికి రూ.3600 ఖర్చవుతుంటే, కేంద్ర బిజెపి ప్రభుత్వం టన్నుకు కేవలం రూ.3150 మాత్రమే ధర ప్రకటించడం దుర్మార్గమన్నారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు టన్నుకు రూ.400 నుండి రూ.600 వరకు ప్రోత్సాహక ధర చెల్లిస్తున్నాయని, కటింగ్, ట్రాన్స్పోర్టు ఛార్జీలు ఆయా ఫ్యాక్టరీలే భరిస్తున్నాయని, అదే విధంగా రాష్ట్ర, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి ఫ్యాక్టరీని ఆధునికీకరణ, చెరుకు ఉత్పత్తిని పెంచడం, కనీస మద్దతు ధర, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా టన్నుకు రూ.5 వేలు చెల్లింపు వంటి చర్యలు చేపట్టాలన్నారు. పై అంశాలపై ఈ నెల 29న జరిగే మహాజన సభలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, కోశాధికారి జి.నాయినబాబు, సహాయ కార్యదర్శి ఎస్.వి.నాయుడు, పీలా వెంకటరమణ, బి.దేముళ్ళు, కె.నరసింహులు, పి.సాంబశివరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ సత్యవతి

వికలాంగులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - యలమంచిలి : వివిధ ప్రతిభ వంతులు తమ లోపాలను శాపాలుగా భావించకుండా ప్రతిభతో వాటిని దూరం చెయ్యగల అవకాశాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి అన్నారు. స్థానిక గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన శిబిరంలో అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్రాజ్, జిల్లా పరిషత్ సిఇఒ. డి.సత్యనారాయణ, పిడి డిఆర్డిఎ బి.లక్ష్మీపతి, ఎడి డిజేబుల్డ జగదీష్, మండల స్పెషల్ ఆఫీసర్ లక్షణ్, కమిషనర్ కెవి.కొండలరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ శిబిరానికి యలమంచిలి మున్సిపాలిటీ, యలమంచిలి రూరల్, రాంబిల్లి, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలకు చెందిన వందలాది మంది వికలాంగులు తరలివచ్చారు. వారందరినీ పరీక్షించి అవసరమైన వారికి చెవిటి మిషన్ దగ్గరనుంచి ట్రైసైకిల్ వరకూ మంజూరు చేశారు. వాటిని త్వరలోనే అందిస్తామని టోకెన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాణీ అమ్మాజీ, ఎంపిడిఒ అప్పలనాయుడు, ప్రసాదరావు, మెప్మా పద్మావతి, ఎంపిపి బోదెపు గోవిందరావు, మాజీ ఎంపిపి బొద్దపు ఎర్రయ్యదొర పాల్గొన్నారు.

'ఎరువుల కొరత లేదు'

ప్రజాశక్తి - యలమంచిలి : మండలంలోని రైతులకు ఎరువు కొరత రానియ్యమని మండల వ్యవసాయాధికారి పోలిమేర మోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పులపర్తి, లైన్కొత్తూరు రైతు భరోసా కేంద్రాల్లో 25 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఎరువుల కోసం రైతులెవరూ దళారులను ఆశ్రయించవద్దన్నారు. ఒకట్రెండు రోజుల్లో మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలకూ ఎరువులు దిగుమతౌతాయని చెప్పారు. ఎరువుల కొరత, బ్లాకులో ఎరువుల అమ్మకాలపై ప్రజాశక్తి కథనం ప్రచురించడంతో అధికారులు వెంటనే పులపర్తిలోని రెండు ఎరువుల షాపులపై దాడిచేసి లైసెన్సులు రద్దు చేశారు. గురువారానికి మండలం మొత్తం మీద ఎరువుల కొరత లేకుండా స్టాకు దిగింది.

నలుగురుపై కేసు నమోదు

ప్రజాశక్తి-చోడవరం : వినాయక నిమజ్జనంలో భాగంగా మండలంలోని దామునాపల్లి గ్రామంలో అశ్లీల నృత్యాలు వేయిస్తున్న నలుగురు నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సిఐ బి శ్రీనివాసరావు తెలిపారు. అనకాపల్లి నుండి ఇద్దరూ మహిళ డాన్సర్లను తీసుకువచ్చి గ్రామంలో నిమజ్జనం సందర్భంగా డాన్సులు వేయిస్తుండగా స్థానిక ఎస్సై సూర్యనారాయణ సిబ్బందితో వెళ్లగా, అక్కడనుండి డాన్సర్లు పరారయ్యారు. దీంతో నిర్వాహకులపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

యువ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దేవరాపల్లి : కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు కాశ్మీరీ యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్ యువ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్ను గురువారం తారువలోని తన క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ సంస్కృతి సంప్రదాయాలు కాశ్మీర్ యువతకి తెలియజేయటం, వారి యొక్క సంస్కృతి సంప్రదాయాలు మనం తెలుసుకోవటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా నెహ్రూ యువ కేంద్రం అధికారి జి.మహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్పర్సన్ జె.సుభద్ర, జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత ఆర్.లీలా ప్రసాద్ రెడ్డి, గుంపాన గణేష్ పాల్గొన్నారు.

మహిళా మార్టు ప్రారంభం

ప్రజాశక్తి-చోడవరం : మహిళా మార్ట్ల ద్వారా మహిళలకు ఉపాధి కల్పించడమే కాకుండా వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు చౌకగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గురువారం వైయస్సార్ మహిళా మార్టను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, బండి నూకాలమ్మ శ్రీను, దొడ్డి వెంకటరావు, ఒరుగంటి నెహ్రూ, సత్య పాల్గొన్నారు.

ఎంవిఆర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి- అనకాపల్లి

ప్రముఖ వ్యాపారవేత్త, ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆధ్వర్యాన పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక నరసింగరావుపేట ఎంవిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఎంవిఆర్ తనయుడు ముత్యాల సతీష్ చేతుల మీదుగా చోడవరం మండలం గజపతినగరం గ్రామ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు సంజు టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత తీర్థయాత్రలు

అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామానికి చెందిన భక్తులతో పుణ్యక్షేత్రాలు సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ దర్శనాలకు బస్సులు బయలు దేరాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సదుపాయంతో పాటు రాత్రి అల్పాహారం, మంచినీటి సదుపాయం కల్పించారు.



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న ముత్యాల సతీష్

విస్తృత ప్రచారం

ముత్యాల సతీష్ టీం సభ్యులు అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఎంవిఆర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై ప్రచారం చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి సంజు టీం సభ్యులు సతీష్ వర్మ, గైపూరి ప్రసాద్, హేమంత్ పాల్గొన్నారు.

వినాయకుని నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని పెరుగు బజార్, మిరియాల కాలనీ, సోమరాజుపేటలోని వినాయకుని మండపాల వద్ద అన్న సమారాధన కార్యక్రమాలను ముత్యాల సతీష్ ప్రారంభించారు. అనంతరం సతీష్ను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

డైట్ కళాశాలకు స్వతంత్ర ప్రతిపత్తి హోదా

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ద్వారా 2023- 24 నుంచి 10 సంవత్సరాలకు గాను స్వతంత్ర ప్రతిపత్తి హోదా లభించినట్లు కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ వెల్లడించారు. డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపు ఉపాధి అవకాశాలకు మరింత దోహదపడుతుందన్నారు. యువ సాంకేతిక నిపుణులకు అవసరమైన ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటర్న్ షిప్ రూపొందించడంలో సహాయపడుతుందని తెలిపారు. తమ కళాశాల ఇప్పటికే నేక్ ఏ గ్రేడ్, జాతీయస్థాయిలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్లో 151 నుంచి 300 బ్యాండు ర్యాంకింగ్ సాధించిందని చెప్పారు. ఏఐసిటిఈ అనుబంధ సంస్థ ఎడ్యు స్కిల్లో జాతీయస్థాయిలో 31వ ర్యాంకు సాధించిందన్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా చేపట్టిన సర్వేలో 150వ ర్యాంకు సాధించి


విలేకర్లతో మాట్లాడుతున్న దాడి రత్నాకర్

రాష్ట్ర కళాశాలలో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. తమ కళాశాలలో ఈసీఈ, సిఎస్ఈ విభాగాల్లో జేఎన్టియూ రీసెర్చ్ సెంటర్ అనుమతి లభించిందని, దీనివలన కళాశాలలోనే పరిశోధనలు సాగించి డాక్టరేట్ పట్టా పొందవచ్చని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ అనుబంధ సంస్థ ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కళాశాలలో నూతన ఆవిష్కరణలు స్టార్టప్లను పరిగణలోకి తీసుకొని ప్రతిష్ఠాత్మకంగా అందించే రేటింగ్లో అత్యధికమైన నాలుగు స్టార్ రేటింగ్ సొంతం చేసుకుందన్నారు. మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ గ్రీన్ ఛాంపియన్ షిప్ అవార్డు, బిజినెస్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ సర్టిఫికేషన్ పొందిన ఏకైక కళాశాలగా డైట్ రాష్ట్రంలో పేరుగాంచిందని పేర్కొన్నారు. ఈ సర్టిఫికేషన్ ద్వారా దేశ విదేశాల్లో వేలాదిమంది విద్యార్థులు స్థిరపడ్డారన్నారు. నేషనల్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎన్ఐటి వరంగల్, విశాఖ కంటైనర్ టెర్మినల్, మైక్రోసాఫ్ట్ ఐటి అకాడమీ, ఒరాకిల్ అకాడమీ, టిసిఎస్ సిస్కో అకాడమీ తదితర కంపెనీలతో తమ కళాశాల ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. రానున్న పదేళ్లలో డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్ వైకుంఠరావు, డీన్ అడ్మిన్ డాక్టర్ కెవిఎ ఈశ్వరరావు, కే పార్వతి, విభాగాధిపతులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి

ప్రజాశక్తి-చోడవరం : ప్రసన్న భారతి, అంబేద్కర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం సిటిజన్ కాలనీ ఎస్సీ హాస్టల్లో ప్రముఖ కవి గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రాత రాజశేఖర్, సామాజిక కార్యకర్త డిఎస్ ప్రసాద్, రిటైర్డ్ లెక్చరర్ దేవుడు, తిరుపతిరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు టీవీ రమణ, వార్డెన్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్ దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

ప్రజాశక్తి- అనకాపల్లి : జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దృష్టికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు గురువారం తీసుకెళ్లారు. ఈ మేరకు యూనియన్ అనకాపల్లి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పెంటకోట జోగినాయుడు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆళ్ల వెంకట అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షుడు విడివి కొండలరావు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్ర శేఖర్ గురువారం మంత్రి అమర్నాథ్ను కలిశారు. జర్నలిస్టుల సమస్యలపై మంత్రితో చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయాన్ని మంత్రికి తెలియజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు భవనం వార్షికోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి : అమరజీవి పొట్టి శ్రీరాములు భవనం 22వ వార్షికోత్సవ కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు భవన నిర్మాణ వ్యవస్థాపకులు పిరాట్ల నరసింహ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ముందుగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొణతాల జగన్ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి లర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ లయన్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ ఆళ్ల పాటి సుబ్బారావు. విజయనగరం జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు విన్నకోట సీతారామయ్య, స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం, గంగుపాము నాగేశ్వరరావు, వినకోట నీలేశ్ గుప్తా, వాసవీ క్లబ్ మెంబర్ పి.శ్రీనివాసరావు, సూరే సుబ్బారావు, జి.శేషసాయి, మూర్తి పాల్గొన్నారు.

వృద్ధులకు రైల్వే రాయితీలు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజనులకు రైల్వే రిజర్వేషన్ రాయితీలను పునరుద్ధరించాలని ఆలిండియా బీసీ ఫెడరేషన్ విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విల్లూరి పైడారావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కరోనా కాలంలో సీనియర్ సిటిజనులకు ఇస్తున్న రాయితీలులన్నీ నిలుపుదల చేసిందని, వాటిని నేటికి పునరుద్ధరించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. భారతదేశంలో సుమారుగా 40 శాతం ఉన్న వృద్ధులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం తలపెట్టిందన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని రావాడ పంచాయితీ రేఖవాని పాలెంలో వినాయక చవితి నిమజ్జనం గురువారం ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రామయ్య నాయుడు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ కోన రామారావు, పల్లా గోవింద్ దాసరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేటలో వర్షం

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : వర్షాలు కురవక వరి పంటపొలాల్లో నీరు లేక వర్షం కోసం ఎదురుచూసిన రైతులకు గురువారం కురిసిన వర్షం ఊరటనిచ్చింది. మండలంలోని పలు గ్రామాలలో ఐదువేల ఎకరాలకు పైగా నాట్లు వేశారు. నాట్లు వేసి నెల రోజులకు పైగా కావస్తుంది. వ్యవసాయ మోటార్లు బావుల ద్వారా నీటిని సేకరించి దమ్ము చేసి పంట వేసిన రైతులకు వర్షాలు లేక పంట పొలాల్లో నీరు లేక నెర్రలు వేశాయి. దీంతో రాజాం, బుచ్చయ్యపేట, కందిపూడి, తురకలపూడి తదితర గ్రామాల్లో వరి పొలాలు ఎండిపోతున్నాయి. గురువారం కురిసిన వర్షం వల్ల పంట పొలాలకు ఉపయోగంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డ్రైవింగ్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - పరవాడ : ఎన్టీపీసీ సింహాద్రి, సిఎస్ఆర్ - సిడి ఆధ్వర్యాన చిన్నపాలెంలో గురువారం లైట్ మోటార్ వెహికల్ (ఎల్ఎమ్వి) డ్రైవింగ్పై మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ఎన్టిపిసి హెచ్ఓ హెచ్ఆర్ రుమాడి శర్మ గురువారం ప్రారంభించారు. గాజువాక ప్రభుత్వ ఐటిఐ సహకారంతో నిర్వహిస్తున్న 45 రోజుల కోర్సులో 20 మందిలో 16 మంది మహిళలు పాల్గొన్నారు. జివిఎంసి 77వ వార్డు కార్పొరేటర్ బి.సూర్య కుమారి, గాజువాక ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సిఎస్ఆర్ హెచ్ఆర్ మేనేజర్ ప్రకాశరావు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కైట్స్ విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : స్థానిక కైట్స్ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి తెలిపారు. జిల్లాస్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ చూపిన వీరు అక్టోబర్ 1, 2 తేదీల్లో కర్నూలులో జరగబోయే రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. విద్యార్థులను డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎ.అప్పలనాయుడు, డైరెక్టర్లు ఆర్ గణేష్, ఏ శంకర్రావు, ఏ సన్యాసిరావు, వి ప్రసాద్, నాగేశ్వరరావు, సన్యాసిరావు అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలం కొల్లివానిపాలెం గ్రామానికి చెందిన కొల్లి గోపిచరణ్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. గోపిచరణ్ నర్సీపట్నం ఏపీఆర్ఎస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మాకవరపాలెంలో నిర్వహించిన అండర్ -17 విభాగంలో గోపి చరణ్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గోపీచరణ్ను, శిక్షణ ఇచ్చిన పీఈటీ ఎస్.వినోద్ను ప్రిన్సిపాల్తో పాటు వైస్ ప్రిన్సిపాల్ సురేష్, విద్యార్థి తల్లిదండ్రులు, కొల్లివానపాలెం గ్రామస్తులు అభినందించారు.

'అక్కమ్మ చెరువు వద్ద ఎటువంటి పనులూ చేయొద్దు'

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ఏ.కొత్తపల్లి అక్కమ్మ చెరువు గట్టుపై ఎటువంటి పనులు నిర్వహించరాదని గతంలో ఏ మాదిరిగా ఉండేదో అలాగనే ఉంచాలని హైకోర్టు ఆదేశించింది. ఈ చెరువు ఆయకట్టుదారులైన 14 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించడంతో గతంలోనే రెండు దఫాలు ఎటువంటి చర్యలు చేపట్టవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయినా ఇటీవలే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏ.కొత్తపల్లి గ్రామంలో అధికారులు, పోలీసు బందోబస్తు నడుమ బహిరంగ గ్రామసభ నిర్వహించి, ఆ చెరువుగట్టుపై రోడ్డు వేయాలని నిర్ణయించారు. దీనిపై హైకోర్టు మళ్లీ స్పందించి హైకోర్టు ప్రస్తుత ఉత్తర్వుల్లో అక్కమ్మ చెరువు గట్టుపై ఎటువంటి పనులు నిర్వహించరాదని పేర్కొన్నట్లు ఆ చెరువు ఆయకట్టుదారులు విలేకర్లకు తెలియజేశారు.

30న పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - యలమంచిలి : కొక్కిరాపల్లి పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం ఈ నెల 30 తేదీ శనివారం నిర్వహించడం జరుగుతుందని ఛైర్మన్ మళ్ల కొండబాబు తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే జనరల్ బాడీ సమావేశంలో ఆడిట్ నివేదిక, గత ఏడాది జమాఖర్చులు, ఆదర్శ రైతుల సన్మానం మొదలైన అంశాలు ఉంటాయని ఆయన తెలిపారు.

పిహెచ్సిలు, వసతి గృహాల పరిశీలన

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, వసతి గృహాలను జనసేన చోడవరం నియోజకవర్గ ఇన్ఛార్జ్ పివిఎస్ఎన్ రాజు గురువారం పరిశీలించారు. తురకలపూడి, బుచ్చయ్యపేట, వడ్డాది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, దిబ్బిడి బిసి హాస్టల్, వడ్డాది ఎస్సీ హాస్టల్ను సందర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందుతున్న సదుపాయాలు, వసతులపై అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఎస్.నాయుడు, తుమ్మపాల రమేష్, దొండా సాయి, యడ్ల రామ్మూర్తి, తురకలపూడి నాయుడు, అరుణ్, అప్పారావు, సురేష్, లోకేష్, పాల్గొన్నారు.

అక్టోబర్ 27 నాటికి ఓటర్ల ముసాయిదా జాబితా

ప్రజాశక్తి- అనకాపల్లి : అక్టోబర్ 27వ తేదీ నాటికి ఓటర్ల జాబితా ముసాయిదా ప్రతి ప్రచురించడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముసాయిదా ప్రచురణ అక్టోబర్ 17వ తేదీ నుండి 27వ తేదీకి మార్చినట్లు చెప్పారు. అభ్యంతరాలు ఆ రోజు నుంచి స్వీకరించడం జరుగుతుందన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లను నియమించని పోలింగ్ స్టేషన్లకు రాజకీయ పార్టీలు వెంటనే బిఎల్ఏలను నియమించాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు గొర్లె సూరిబాబు (వైసిపి), సిహెచ్. నాగేశ్వరరావు (బిజెపి), ఐ.ఆర్. గంగాధర్ (కాంగ్రెస్), ఎస్వివి. రామచంద్రరావు (బిఎస్పి), ఎన్నికల సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక శిల్పకళాకారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఔత్సాహిక శిల్పకళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. స్థానిక వన్ వే ట్రాఫిక్ జంక్షన్ వద్ద ఉన్న కింగ్ ఎవన్ కింగ్స్ యువజన సంఘం వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విగ్రహ శిల్పి కోడూరు సాయి తేజను మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సీనియర్ జర్నలిస్టు మద్దాల కృష్ణారావు మాట్లాడుతూ పదేళ్ల క్రితం సాయి సబ్బు బిళ్లలతో వినాయక విగ్రహాన్ని తయారు చేసి అనకాపల్లి పట్టణ వాసులను ఆకట్టుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేత కాండ్రేగుల రాజు, ముద్దుర్తి భాను, కరుణాకర్, వాసు డెకరేటర్స్, పాల్గొన్నారు.

ఢిల్లీలో ఐద్వా బహిరంగ సభపై ప్రచారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటంలో భాగంగా అక్టోబర్ 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన బహిరంగ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ లక్ష్మి మహిళలకు పిలుపునిచ్చారు. అచ్యుతాపురంలో గురువారం ఆమె ఇంటింటికి తిరిగి కరపత్ర ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతి, కాసులమ్మ, సత్యవతి, పిన్ను, కుమారి, విగ్నేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తారకరామ రిజర్వాయర్ గేట్లుకు రూ.12.50 లక్షలు మంజూరు

ప్రజాశక్తి-మాడుగుల : మండలంలో తారకరామ రిజర్వాయర్ నూతన గేట్లు నిర్మాణానికి రూ.12.50 కోట్లు మంజూరు చేసినట్లు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఆయకట్టు రైతులతో సమావేశం నిర్వహించారు. రిజర్వాయర్ గేట్లు మరమ్మతులకు గురి కావడం వల్ల రిజర్వాయర్లో నీరు నిల్వ ఉండటం లేదని పేర్కొన్నారు. నూతన గేట్లు ఏర్పాటుకు జలవనుల శాఖ అధికారుల ద్వారా ప్రతిపాదన పంపినట్లు చెప్పారు. త్వరితగతిన ఈ గేట్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధి శాఖ అధికారులకు మంత్రి సూచించారు. రిజర్వాయర్ అభివృద్ధి పనుల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కోలాటం బృందానికి చీరల పంపిణీ

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని జమాదులపాలెం గ్రామంలో కోలాటం బృందానికి రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి, సోమవారం గ్రామ సర్పంచ్ గొంతిన శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో గురువారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ మహిళలు పిల్లలు కోలాటం నేర్చుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం గ్రామ పెద్దలు శ్రీనివాసరావును సత్కారించారు. టిడిపి నాయకులు ఉగ్గిని రమణమూర్తి, కలగా సోమేశ్వరరావు, నైనం శెట్టి రమణారావు, కర్రి దుర్గి నాయుడు, జెర్రిపోతుల నూకు నాయుడు, ఆండ్ర ప్రసాద్, ఇల్లపు నూకరాజు, మొల్లి రమణ, కరక రాజు, నారిపల్లి ప్రసాద్, సోమునాయుడు పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి -కె.కోటపాడు : మాడుగుల నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జనసేన క్రియాశీల కిట్లు పంపిణీ చేస్తున్నట్లు మండల జనసేన నాయకులు కుంచా అంజిబాబు తెలిపారు. మండలంలోని వారాడా పంచాయతీ సంతపాలెం గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లును గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలం నాయకులు శివ, రాము, మల్లు నాయుడు, చిన్న, రాజు, అర్జున్రావు, అప్పారావు, మహేష్, బంగారు నాయుడు, నాగేంద్ర, శ్రీను, శివాజీ, సతీష్, మూర్తి, అయ్యప్ప పాల్గొన్నారు.


కిట్లు అందజేస్తున్న జనసేన నాయకులు అంజిబాబు

పేరుకే 50 పడకల ఆసుపత్రి

-సిహెచ్‌సిలో కానరాని కనీస సౌకర్యాలు

ప్రజాశక్తి- కోటవురట్ల:మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)లో రోగులకు కనీస సౌకర్యాలు లేక పోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. గురువారం నాటి ఓపికి దాదాపు 300 మంది రోగులు తరలి వచ్చారు. ప్రస్తుత సీజన్లో వైరల్ ఫీవర్స్ అధికంగా ఉండటంతో ఆసుపత్రికి రోగుల తాకిడి కూడా అధికంగా ఉంది. దీనికి తోడు ఇక్కడ జరుగుతున్న కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరుగుతున్నాయి.దీంతో, పరిసర ప్రాంత మండలాల నుంచి బాలింతలు ఆపరేషన్కు వస్తున్నారు. పేరుకే యాభై పడకల ఆసుపత్రి కనీసం 20 పడకలు కూడా లేవని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వచ్చే రోగులకు, వృద్ధులకు కనీసం కూర్చునేందుకు బల్లలు కూడా లేవు. కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం కారణంగా రోగులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి 50 పడకలు ఏర్పాటు చేసి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని పలువురు రోగులు కోరుతున్నారు.



ఆసుపత్రిలో నేలపై విశ్రాంతి తీసుకుంటున్న బాలింతలు



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

జోరుగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని పప్పుశెట్టి పాలెం, కొత్తమల్లంపేట, చిన్నయ్యపాలెం, చీడిగుమ్మల, ఏటి గైరంపేట గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే చేపట్టారు.ఈ సందర్భంగా గొలుగొండ వైద్యాధికారి శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ, బిపి, షుగర్, హెచ్‌బి, డెంగ్యూ, మలేరియా, హెచ్‌బి టెస్టులు చేస్తున్నామన్నారు. వచ్చే నెల 12న జరిగే మెడికల్ క్యాంపునకు స్పెషలైజేషన్ డాక్టర్లు వస్తున్నారని, మెడికల్ క్యాంపులో పాల్గొనడానికి టోకెన్లు అందజేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ ఎంబి.షకినా, ఏఎన్ఎం సత్యవేణి, ఆశా కార్యకర్తలు కుమారి పాల్గొన్నారు.

సచివాలయాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్:విశాఖపట్నం సర్కిల్లో విద్యుత్ వినియోగదారులు ఏపిఇపిడిసిఎల్ సంబంధించిన సేవలను గ్రామ, వార్డు సచివాల యాలను వినియోగించుకోవాలని విశాఖపట్నం-2 ఏపిఇపిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షణ ఇంజనీర్ ఎల్.మహేంద్రనాథ్ ఒక ప్రకటనలో కోరారు. గృహ, వాణిజ్య సర్వీసు కనెక్షన్లకు, వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు, అదనపు లోడ్, కేటగిరి మార్పు, సర్వీసు కనెక్షన్, మీటరు టెస్టింగ్‌లకు సంబంధించి, మీటరు ఆగినా లేక నెమ్మదిగా తిరుగుతున్నా, ట్రాన్స్ఫార్మర్ ఫిర్యాదులు, వోల్టేజి హెచ్చు తగ్గులు, లైన్ షిఫ్టింగ్ వంటి కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

టిడిపి నేతల నిరసనలు



రోలుగుంటలో నిరసన చేపడుతున్న నేతలు

ప్రజాశక్తి-యంత్రాంగం:మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరశిస్తూ అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో టిడిపి నేతలు నిరసనలు చేపట్టారు. చంద్రబాబును విడుదల చేయాలని నినాదాలు చేశారు.

రోలుగుంట:మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరశిస్తూ మండలంలోని వి.శరభవరం గ్రామంలో గురువారం గ్రామ ఉప సర్పంచ్ పంచాడ చంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్ష గురువారం నాల్గో రోజు కూడా కొనసాగింది. చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు మాట్లాడుతూ, చంద్రబాబు అరెస్టు అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పరవాడ దొరబాబు, త్రినాధ్, సోమిరెడ్డి బాబ్జి, కేశవరపు శివాజీ, కోట గిరీష్, టీడీపీ మండలాధ్యక్షులు గుములూరు చంద్రమౌళి, ఎంపిటిసి రామకృష్ణ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీ 24వ వార్డు శివపురం, అయ్యన్నపాలెంలో తెలుగు మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో యువకులు, మహిళలు పూజలు చేశారు. యువకులు మహిళలు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. 24వ వార్డు కౌన్సిలర్ దనిమిరెడ్డి మదు, నర్సీపట్నం మున్సిపాలిటీ ఐటిడీపీ ఇంఛార్జి దనిమిరెడ్డి తాతాజీ, లెక్కల నూకరాజు, లెక్కల శ్రీను, లెక్కల శివ, అధిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అరెస్టు అన్యాయం

ఎస్.రాయవరం:చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి ఎక్కువ కాలం జైల్లోనే ఉంచాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని టిడిపి నేత వినోద రాజు విమర్శించారు. గురువారం మండలంలో పెద్ద గుమ్ములూరులో వినోద రాజు స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో వైయస్సార్సీపి పార్టీని భూస్థాపితం చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత నేతలు, కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా చంద్రబాబు నాయుడు జైలు నుంచి బయటికి వస్తారన్నారు.

యలమంచిలి: తెలుగుదేశం అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ ఐదోవార్డు తులసీనగర్‌లో 'బాబుతో నేను'లో భాగంగా సైకో జగన్ వేధింపులు, వైసిపి ప్రభుత్వ అరాచక పాలనను వివరిస్తూ ఇంటింటా కరపత్రాలు పంచారు. చంద్రబాబుకు సంఘీభావంగా మహిళలు, నిర్మాణరంగ కార్మికుల సంతకాలు సేకరించారు. పట్టణ తెలుగుదేశం కార్యదర్శి ఎ.రమణబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆడారి ఆదిమూర్తి, యూనిట్ ఇన్‌ఛార్జి భీశెట్టి చిన్నారావు, బూత్ ఇన్‌ఛార్జి సోమేశ్, మళ్ల ఆదిలక్ష్మి, ఆడారి ఉదయలక్ష్మి, ఆళ్ల నూకాలమ్మ, రాపేటి గడ్డప్ప పాల్గొన్నారు.

దేవరాపల్లి : చంద్రబాబు విడుదల కోరుతూ మండలంలోని కాశీపురం నూకాలమ్మకు టిడిపి మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం పనితీరు, సిఎం జగన్ వేధింపులకు నిరసనగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. చకార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, కాశీపురం సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, తెలుగు మహిళమండల మహిళా అధ్యక్షురాలు చితిమిరెడ్డి సత్యవేణి, నెక్కెళ్ళ వెంకటరావు, ఈర్లే రామాంజనేయులు (అంజి), వారధి అప్పారావు, బోను ముత్యమమ్మ, కడారి వెంకటలక్ష్మి, రెడ్డి లక్ష్మి, నచ్చిరెడ్డి మంగ, చల్లా రామకష్ణ, బండారు శ్రీరామ్ మూర్తి, ఆదిరెడ్డి వెంకటరావు, చలుమూరి సత్యవతి, కోటాన పైడితల్లి పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన

అనకాపల్లి: చంద్రబాబుపై అక్రమ కేసులను నిరసిస్తూ జివిఎంసి విలీన గ్రామం సాలాపువాని పాలెంలో 84వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి సాలాపు మోహన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.నినాదాలతో ర్యాలీ చేశారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు, కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి, బొలిశెట్టి శ్రీనివాసరావు, సాలాపు మోహన్, తలారి లక్ష్మీప్రసాద్, గొర్లి గోవింద, సాలాపు చినవెంకటరమణ, సాలాపు శ్రీనివాసరావు, సాలాపు శివ దానబోయిన నీలకంఠరావు మదంశెట్టి సూరిబాబు, గొల్లవిల్లి రాజు, గుమ్మాల రాము సాలాపు సత్యనారాయణ పాల్గొన్నారు.

మండలంలోని కూండ్రం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. సర్పంచ్ నందారపు లక్ష్మీసూరిబాబు, ఎంపిటిసిలు జెట్టి సత్యవతిఅప్పారావు, కడిమి గణేష్, పచ్చికూర రాము, సేనాపతి స్వరూప, ఉగ్గిన రమణమూర్తి పాల్గొన్నారు.



దేవరాపల్లిలో నిరసన చేపడుతున్న నేతలు

మునగపాక రూరల్: మండలంలోని తిమ్మరాజుపేటలో 'బాబుతో నేను' కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, క్లస్టర్ ఇన్చార్జ్ రాజశేఖర్, బివి.రమణ, దొడ్డి రమేష్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పూడిమడక సముద్రంలో మోకాళ్ళ నీటిలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకులు మెరుగు బాపు నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి తీరం వరకు ర్యాలీ చేశారు. టిడిపి నాయకులు పొనమల్ల కొండబాబు, మేరుగు వెంకటరావు పాల్గొన్నారు.

సబ్బవరం : ఒక నియంతపై పోరాటం - మేము సైతం చంద్రబాబు అనే కార్యక్రమాన్ని టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యనారాయణమూర్తి, నాయకులు మహాలక్ష్మి నాయుడు, గండి రవికుమార్, సర్పంచ్ ప్రసాదరావు పాల్గొన్నారు.

భీమునిపట్నం : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ భీమిలి టిడిపి పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి 19వ రోజుకు చేరాయి. పార్టీ నియోజక ఇంఛార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో జివిఎంసి 5, 6, 7, 8, 98 వార్డుల నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు.

విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి 35వ వార్డు పండా వారి వీధిలో 'బాబుకు తోడుగా.. ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం' కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జీ మాట్లాడారు. 34, 35 వార్డుల నాయకులు వాసుపల్లి రామ్ కుమార్, బుచ్చా రాముురెడ్డి, పుక్కల్ల రాజేశ్వరి, మున్నం బాలాజీ పాల్గొన్నారు. అంతకుముందు 41వ వార్డు జ్ఞానాపురంలో ఇంటికీ వెళ్లి జగన్ సర్కారు అమానుష పాలనను ప్రజలకు వివరించారు.

గురువారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. తమ అధినేత అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన చేస్తామంటే పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్, బోగి రమణ పాల్గొన్నారు.



లడ్డూను దక్కించుకున్న భక్తులు

ఉపమాకలో గణపతి లడ్డూ వేలం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాకలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం లడ్డు వేలంపాట ఎంతో ఉత్సాహంగా జరిగింది. గ్రామానికి చెందిన దవరసింగి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు సోదరులు 100 కేజీల లడ్డూను గణపతికి సమర్పించారు. ఈ మేరకు వెంకన్న ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో లడ్డూను వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు యువకులు లడ్డును రూ.6 వేలకు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి బుజ్జి, కృష్ణ, దొరబాబు, నూకతాత, జోగయ్య, హరి, తోట అప్పారావు, రవి, శ్రీను, నల్లమారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆనందపురంలో 'గడపగడపకూ..'

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం పంచాయతీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఇంతవరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోడానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆడప లవరాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, విఆర్ఒ అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్‌మూర్తి, భీమిలి వైసిపి ఇన్‌చార్జి మహేష్, వైస్ ఎంపిపిలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరావు, సర్పంచ్ చందక లక్ష్మి, సచివాలయ కన్వీనర్ షిణగం చిన్న రామారావు, చందక అప్పలస్వామి, చందక సూరిబాబు, అధికారులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

రేబిస్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: వరల్డ్ రేబిస్ డే పురస్కరించుకుని మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రేబిస్‌పై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ ఎస్ ఎస్ వి.ప్రకాష్ మాట్లాడుతూ, కుక్క కాటుతో రేబిస్ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. ఈ వ్యాక్సిన్ ప్రతి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉచితంగా అందుబాటులో ఉంటుందన్నారు. గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే నక్కపల్లి లేదా యలమంచిలి సి.హెచ్.సిలో ఇమ్యునోగ్లోబిలిన్ ఇంజెక్షన్ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి టి నాగేశ్వరరావు, హెల్త్ విజిటర్ ఎస్.సూర్యకుమారి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, ఫార్మసీస్ట్ ఎం.రీటా రత్నం, ల్యాబ్ టెక్నీషియన్ ఇందల హరి బాబు, స్టాఫ్ నర్స్ పి.అరుణ ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

జల్ జీవన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రావికమతం: జల జీవన్ రక్షిత మంచినీటి పథకం పనులను సర్పంచ్ దాసరి సూర్య కుమారి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ సహకారంతో కవగుంట గ్రామానికి ఇంటింటికి మంచినీటి కొళాయి అందించే దిశగా రూ.41 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. ఇందులో భాగంగానే 20వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్, పైపులైను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీంతో, గ్రామంలో ప్రజలందరికీ సమృద్ధిగా నీటిని అందించవచ్చునని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాలలో ప్రజలకు ఇంటికి నీరు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెఇ సుజాత, వార్డు మెంబర్ ప్రగడ నాగేశ్వరరావు, కర్రి అప్పలనాయుడు, పచ్చికూర రాము, సారిక రాము, తదితరులు పాల్గొన్నారు.

'విచారణను బహిర్గతం చేయాలి'

ప్రజాశక్తి-అరకులోయ: నకిలీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం పై జరిపిన విచారణ నివేదికను అధికారులు బహిర్గతం చేయాలని ఏపీ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక గిరిజన భవన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిజన సంఘ మండల అధ్యక్షులు జి.బుజ్జి బాబు మాట్లాడుతూ,ఉద్దేశ్య పూర్వకంగా పిట్టల రాంబాబు అనే గిరిజ నేతరుడు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం పొందారని స్పష్టం చేశారు. పిట్టల రాంబాబు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 5న ఐ.టీ.డీ.ఏ పీవో కు ఫిర్యాదు చేసామన్నారు.ఈ విషయమై స్పందించిన జిల్లా కలెక్టర్ ఈనెల 12న, 20 తేదీల్లో విచారణ జరిపించారని తెలిపారు. విచారణ జరిపి వారం రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు నకిలీ కుల ధ్రువీకరణ పత్రం పొందిన పిట్టల రాంబాబు పై సర్టిఫికెట్ జారీ చేసిన రెవెన్యూ అధికారుల పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నకిలీ కుల ధ్రువీకరణపై జరిగిన విచారణలో ఎటువంటి చర్యలు తీసుకొన్నారో తెలపాలని డిమాండ్ చేశారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



ఆరిలోవలో నివాళి అర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి -యంత్రాంగం

స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్ జయంతిని విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పలుచోట్ల గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు పరిధి బంగ్లా మెట్టలో భగత్ సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ ఆధ్వర్యాన పూలమాల వేసి నివాళులర్పించారు. డివైఎఫ్ఐ భీమిలి డివిజన్ నాయకులు ఎస్.శ్రీనివాసవర్మ మాట్లాడుతూ, నేటి యువత భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పూర్వ నాయకులు రవ్వ నరసింగరావు, పలువురు యువకులు పాల్గొన్నారు.

సీతమ్మధార : అక్కయ్యపాలెం ఎవిఎస్ఆర్.నగర్ వద్ద భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా 50 వేప, బాదం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు, నాయకులు కోటి, యేసు, దుర్గ, కోటయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ఆరిలోవ చినగదిలి కూడలి వద్ద భగత్‌సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, జిల్లా నాయకులు రాజశేఖర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ములగాడ : డివైఎఫ్ఐ మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ, 61వ వార్డు మల్కాపురం పల్లీవీధి, 63వ వార్డు చింతల్లోవలో భగత్‌సింగ్ చిత్రపటానికి శ్రీను, ఎస్.ఏసుబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.పెంటారావు, ఆర్.లక్ష్మణమూర్తి, ఆర్గనైజర్ సెక్రటరీ దున్న రాజేష్, కమిటీ సభ్యులు ఈశ్వరరావు, వేంకటేష్, ప్రశాంత్, సుబానీ, సురేష్, రాజుకుమార్, చింతల్లోవలో హరి శంకరరావు, రాజు, శంకరరావు, రాహుల్, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన ఎంవిపి ఎస్టీ గర్ల్స్ కాలేజీ హాస్టల్‌లో ఓమ్ని ఆర్కే హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి వైద్య నిపుణులు డాక్టర్ రూహి, మేట్రిన్ ఝాన్సీ సంజీవరాణి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, జిల్లా కార్యదర్శి సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె నాయుడు, నాయకులు కౌశిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధనకు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కృషి చేస్తున్నాయన్నారు. భగత్‌సింగ్ త్యాగనిరతిని వివరించారు.

కలెక్టరేట్ : ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో అల్లిపురంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన భగత్‌సింగ్ జయంతి కార్యక్రమంలో సంఘం మాజీ నాయకులు సిఎన్.క్షేత్రపాల్, కెంగువ అచ్యుతరావు, కె.సందీప్, పవన్, లక్ష్మణ్, మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు అత్తిలి విమల పాల్గొన్నారు.

అనకాపల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో గురువారం స్థానిక గుండాల దగ్గర బాలికల హాస్టల్‌లో నిర్వహించారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం భగత్ సింగ్ గొప్పతనం విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ చేతుల మీదుగా అందజేశారు. మొదటి బహుమతి టి.శ్యామల, రెండవ బహుమతి వి.సంధ్య, మూడవ బహుమతి వెంకట కుమారి సాధించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.రమణ, కోశాధికారి గొర్లి తరుణ్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ నీరజ, శ్రావణి, గాయత్రి, వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : స్థానిక మెయిన్ రోడ్‌లోని వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తన క్యాంపు కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చంనాయుడు, సర్పంచ్ దిమ్మ అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్రావు, దాసర అప్పారావు, రాజాన బుజ్జిబాబు, బొడ్డేడ అప్పల నాయుడు, వేగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎంవిపి కాలనీలో నివాళ్లర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

అనకాపల్లి : స్థానిక సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్, జాషువా జయంతి వేడుకలు ఎఐవైఎఫ్ ఆధ్వర్యాన జరిగింది. కార్యక్రమంలో వియ్యపు రాజు, కన్నబాబు, రాజాన దొరబాబు, కొల్లి సత్యారావు, పొడుగు రాజేష్, నరాల శెట్టి సత్యనారాయణ, విత్తనాల పోతురాజు, వియ్యపు రమణ, జివి రావు, ఆర్.శంకర్ పాల్గొన్నారు.

చోడవరం : భగత్ సింగ్ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవనంలో పిడిఎస్ఓ, ఎన్‌వైఎస్ ఆధ్వర్యంలో 'ఉపాధి అవకాశాలు – యువత ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యప్రకాష్, నాయకులు ఎన్ .భాస్కరరావు, ఎ.రవిశంకర్, సియ్యాద్రి రుద్రి, ఎ. మౌనిక, బి.రాజేశ్, కె.నాగేష్, పి.రమేష్ పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్: స్థానిక బీసీ బాలురు హాస్టల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ డివిజన్ సెక్రటరీ జి. గీతాకృష్ణ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం పోరాటంలో చిన్న వయసులోనే భగతసింగ్ అశువులు బాసారన్నార. సమాజం మారాలంటే మార్క్సిజంతోనే సాధ్యమని నమ్మిన విప్లవవీరుడు భగత్ సింగ్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో స్టీల్ ప్లాంట్, బియస్ఎన్‌యల్, ఎల్ఐసి వంటి ప్రభుత్వ పరిశ్రమలు కాపాడు కోవాలన్నారు. భారతీయ పరిశ్రమలు ప్రైవేటీకరణ జరగకుండా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పోరాటాలు చేసినప్పుడే భవిష్యత్ తరాలకు ఉపాది ఉంటుందని, సామాజిక నాయ్యం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు పి. రాజు, పి.భూషణ్‌రావు, గంగాధర్, పాల్గొన్నారు.



నర్సీపట్నంలో నివాళి అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

సందడిగా డికెఎస్ గ్రూప్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మారుమూల ప్రాంతం నుంచి వచ్చి విశాఖ, విజయనగరం, నెల్లూరు జిల్లాలో శాఖలు విస్తరించి, ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్న డికెఎస్ గ్రూపు ఆఫ్ కంపెనీస్ సేవలు ప్రశంసనీయమని మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. గురువారం వెంకోజీపాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో డికెఎస్ గ్రూప్ అఫ్ కంపెనీస్ వ్యవస్థాపకుడు దబ్బాడ ప్రకాశరావు, సహ వ్యవస్థాపకుడు కొత్త వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో కంపెనీ తృతీయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నూతన ఒరవడితో, వినూత్న ఆలోచనలతో ఖాతాదారుల నమ్మకం చూరగొనేలా సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని, పూర్తి లాభాపేక్షతో కాకుండా, సంస్థ పొందిన లాభాలలో కొంతమేర సామాజిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ, సంస్థ సిబ్బంది, పంపిణీదారులు, ఖాతాదారులు, డీలర్లు, కుటుంబసభ్యుల సూచనలు సలహాలు తీసుకొని పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ ఎండి దబ్బాడ సౌభాగ్య లక్ష్మి, డైరెక్టర్ దబ్బాడ హైమావతి, అశోక్, కిషోర్, మోహనసాయి.శ్రీను వాసు, కెళ్ళ బంగారరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి

జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి- కలెక్టరేట్: విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ప్రారంభమైంది. అక్రిడేటెడ్ జర్నలిస్టుల నుంచి సభ్యత్వ నమోదు దరఖాస్తులు స్వీకరించారు. శుక్ర, శనివారాల్లో కూడా సభ్యత్వ నమోదు జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్, కార్యదర్శి యర్రా శ్రీనివాస్ తెలిపారు. సభ్యత్వ నమోదుకు అక్రిడిటేషన్ కార్డ్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, రెండు లేటెస్ట్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని, రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యేలా సభ్యులు సహకరించాలని కోరారు.